నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 20, ఫిబ్రవరి 2023 16 పేజీలు




# భూ ప్రకంపనలతో ఉలిక్కి పడిన ప్రజలు

**- రిక్టర్ స్కేల్‌పై 3.0గా నమోదు**

**చింతలపాలెం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

ఉమ్మడి మండలాలుగా వ్యాప్తంగా ఆదివారం ఉదయం 7.25 ని.లకు సుమారు 5 నుండి 10 సెకన్లపాటు భూప్రకంపనలతో భూమి కంపించింది. దీంతో ఒక్కసారిగా ఉమ్మడి మండలాల ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఈ భూప్రకంపనలు పాత వెల్లటూరు వద్ద అమర్చిన రిక్టార్ సే ్కల్‌పై 3.0 తీవ్రతగా నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈప్రాంతంలో గతంలో కూడా వందలసార్లు భూప్రకంపనలు వచ్చాయి. అయితే అప్పుడు వచ్చిన భూ ప్రకంపనలలో 5.2 తీవ్రతగా గరిష్టంగా రిక్టార్ సే ్కల్‌పై నమోదైంది. గత కొంతకాలంగా 2లో...



# తరుగు నియంత్రణకు చర్యలు

సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేసేందుకు, దోపిడిని అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రేషన్ డీలర్లకు బయోమెట్రిక్ విధానం అమలు చేయనున్నారు. ఇప్పటికే వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యా సంస్థల్లో బయోమెట్రిక్ విధానం అమలు జరుగుతుంది. అదే విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో కూడా రేషన్ బియ్యం స్టాక్ పాయింట్ కేంద్రాల వద్ద డీలర్లకు బయోమెట్రిక్ అమలు చేయనున్నారు. ఈ మేరకు ఆయా సివిల్ సప్లయ్ గోడౌన్స్‌కు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు కూడా జారీ అయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. మార్చి 1 నుండి డీలర్లకు స్టాక్ పాయింట్ కేంద్రాల వద్ద బయోమెట్రిక్ అమలు చేయనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

2లో..

**రేషన్ డీలర్లకు బయోమెట్రిక్ విధానం**

**మార్చి నుండి స్టాక్ పాయింట్ కేంద్రాల వద్ద అమలు**

**నడిగూడెం, ప్రభాతవార్త**

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారి సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను అమలు చేస్తుంది. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా నేటికీ నూటికి 40 శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువనే ఉన్నారు. ఆహార కొరత నుండి ఉద్భవించిందే ప్రజా పంపిణీ వ్యవస్థ. హరిత విప్లవం అనంతరం జాతీయ వ్యవసాయ ఉత్పత్తి పెరగడంతో పేదరికం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించారు. అర్హులైన పేదలందరికీ

# క్రీడా ప్రాంగణాలకు స్థలాలు.. కరువు



2లో..

**59 మైదానాలకు 5 మాత్రమే పూర్తి**

**21 మైదానాలు గుర్తించాం, 16 ప్రక్రియలో ఉన్నాయి, మిగతా 38 క్రీడా మైదానాలకు స్థలాలు గుర్తించి త్వరలో ఏర్పాటు చేస్తామంటున్న అధికారులు**

**డిండి, ప్రభాతవార్త :** గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించి క్రీడాకారులు నైపుణ్యతను వెలికితీసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దాలని తెలంగాణ ప్రభుత్వం పల్లెల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంగణాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయాలని సర్పంచులను అధికారులను కోరారు. ఈ మధ్య ప్రభుత్వం మరో అడుగు ముందుకువేసి గ్రామ పంచాయతీలతోపాటు వాటి పరిధిలోని ప్రతి ఆవాస గ్రామంలో గ్రామీణ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని ఆదేశించింది. దీంతో అధికారులు ప్రభుత్వ స్థలాల కోసం అన్వేషణ ప్రారంభించారు. కానీ ఎక్కడ ప్రభుత్వ స్థలాలు దొరకడం లేదని అధికారులు పేర్కొంటుండటం గమనార్హం.

# నేడు చింతరెడ్డి పదవీ ప్రమాణ స్వీకారం

**మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మండల యాద్గార్ పల్లి గ్రామానికి చెందిన రైతు కుటుంబంలో జన్మించి రైతు సమస్యలపై అవిశ్రా పోరాటం చేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయ కులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి నేడు జిల్లా కేంద్రంలోని జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులుగా పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డితోపాటు జిల్లాలోని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పోరేషన్ చైర్మన్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, పలువురు ప్రజాప్రతినిధుల సమక్షంలో పదవీ 2లో...




# బియ్యం తరుగు నియంత్రణకు చర్యలు

**(మొదటి పేజీ తరువాయి..)**

రేషన్ కార్డులు మంజూరు చేశారు. తెలుపు కార్డులు ఉన్నవారందరూ బియ్యంతో పాటు ఇతర నిత్యావసర వస్తువులు చౌకధరల దుకాణాల నుండి తీసుకున్నారు. గతంలో గోధుమలు, నూనె, పంచదార, బియ్యం, కిరోసిన్ తదితర వస్తువులు పంపిణీ చేశారు. క్రమ క్రమంగా ఒక్కొక్కటిగా నిత్యవసర వస్తువుల పంపిణీని నిలిపివేసి బియ్యం పంపిణీకే పరిమితం చేశారు. తెలుపు రేషన్ కార్డులు కలిగిన వారు బియ్యం తప్ప ఇతర వస్తువులు తీసుకునే పరిస్థితులు లేకుండా రేషన్ దుకాణాలు తయారయ్యాయి. ఈ విషయంలో కూడా డీలర్లు నష్టపోతున్నారు. స్టాక్ పాయింట్ కేంద్రాల వద్ద తూకం విషయంలో దోపిడి జరుగుతుంది. 50 కెజిలు ఉండాల్సిన ఒక్కొక్క బస్తాను పరిశీలిస్తే తూకం తక్కువగా వస్తుండడంతో డీలర్లు ఆందోళన చెందుతున్నారు. స్టాక్ పాయింట్ కేంద్రాల నుండి చౌకధరల దుకాణాలకు తెచ్చిన తరువాత చూసుకుంటే ఒక్కొక్క బస్తాలో రెండు, మూడు కెజిల బియ్యం తక్కువగా ఉండడంతో డీలర్లకు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేసేందుకు, దోపిడిని అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రేషన్ డీలర్లకు బయోమెట్రిక్ విధానం అమలు చేయనున్నారు. ఇప్పటికే వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యా సంస్థల్లో బయోమెట్రిక్ విధానం అమలు జరుగుతుంది. అదే విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో కూడా రేషన్ బియ్యం స్టాక్ పాయింట్ కేంద్రాల వద్ద డీలర్లకు బయోమెట్రిక్ అమలు చేయనున్నారు. ఈ మేరకు ఆయా సివిల్ సప్లయ్ గోడౌన్స్‌కు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు కూడా జారీ అయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. మార్చి 1 నుండి డీలర్లకు స్టాక్ పాయింట్ కేంద్రాల వద్ద బయోమెట్రిక్ అమలు చేయనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. నెలవారీగా డీలర్లు డిడిలు తీసుకుని ఆయా జిల్లాల సివిల్ సప్లయ్ అధికారుల నుండి రైస్ రిలీజింగ్ ఆర్డర్లు తీసుకుని కేటాయించిన బియ్యాన్ని సివిల్ సప్లయ్ గోడౌన్స్ నుండి తెస్తారు. ఈ క్రమంలో తూకంలో తరుగు ఉండడంతో డీలర్లు ఎవరికి చెప్పాలో అర్థం కాని పరిస్థితి. అధికారులు నిర్వహించిన సమావేశాల్లో పలువురు డీలర్లు విన్నవించారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో కొంత కాలంగా ఏదో విధంగా నెట్టుకొస్తున్నారు. ఎట్టకేలకు బయోమెట్రిక్‌తో రేషన్ తరుగును నియంత్రించే చర్యలను అధికారులు చేపట్టారు. డీలర్లు ప్రతి నెలా స్టాక్ పాయింట్ కేంద్రాల వద్దకు వెళ్లి రేషన్ కార్డుల ప్రకారం ఖచ్చితమైన తూకంతో బియ్యం తీసుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. బయోమెట్రిక్ విధానం అమలైన తరువాత కూడా తరుగు వస్తే డీలర్లు ఎవరికీ చెప్పుకునే పరిస్థితి ఉండదు. అందుకు వారే భాధ్యత వహించాల్సి ఉంటుంది. రేషన్ షాపుల వద్ద కార్డుదారులు వేలిముద్రలు వేసినప్పుడు ఈ పాస్‌కు వేయింగ్ యంత్రాన్ని ఎలా అనుసంధానం చేస్తారో స్టాక్ పాయింట్ల వద్ద కూడా డీలర్లతో వేలిముద్రలు వేయించి బియ్యం అందజేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి బియ్యం సరఫరా భాధ్యత సిఆర్‌పిలకు అప్పగించగా బయోమెట్రిక్ విధానంతో సిఆర్‌పిలు బియ్యాన్ని ఆయా పాఠశాలలకు సరఫరా చేస్తున్నారు. సాంకేతిక సమస్యలు లేకుండా డీలర్లకు కూడా బయోమెట్రిక్ విధానాన్ని సమర్ధవంతంగా అమలు చేసి రేషన్‌లో తరుగు రాకుండా చూసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మార్చి 1 నుండి ఈ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయనున్నారు. ప్రతి నెలా తరుగు రేషన్‌తో ఇబ్బంది పడ్డదాని కంటే బయోమెట్రిక్ విధానం అమలుతో బియ్యం తరుగును నియంత్రించడం పట్ల రేషన్ డీలర్లు కూడా స్వాగతిస్తున్నారు. ఇకనుండైనా తరుగు రాకుండా ఉంటే కార్డుదారుల నుండి తమకు సమస్యలు తగ్గుతాయని డీలర్లు భావిస్తున్నారు.

## భూ ప్రకంపనలతో ఉలిక్కి పడిన ప్రజలు

**(మొదటి పేజీ తరువాయి..)**

భూప్రకంపనలు రావడం ఆగిపోయాయి. ఆదివారం తెల్లవారుజామున మళ్లీ భూమి కంపించడంతో ప్రజలు ఒక్కసారిగా హడలెత్తిపోయారు. ఇందుకుసంబంధించి ఎన్‌జిఆర్‌ఐ (ఎర్త్‌క్వేక్) అధికారులను అడగగా భూమి అడుగు భాగంలో ఉన్న పొరలు కదులుతుంటాయని, ఎవరు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు.

## నేడు చింతరెడ్డి పదవీ ప్రమాణ స్వీకారం

**(మొదటి పేజీ తరువాయి..)**

బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల పక్షాన పోరాడిన తాను మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా రైతులకు మద్దతు ధర కల్పించడంతో పాటు పలు సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన తన నియామకానికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి రైతులకు మేలు కలిగేలా చేస్తానన్నారు.

## పారదర్శకంగా కొనసాగిన దేహదారుఢ్య పరీక్షలు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్ ఐ దేహదారుఢ్య పరీక్షలను జిల్లా ఎస్పీ  అపూర్వరావు ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి పి. శబరీష్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఆదివారం నాలుగవ రోజు నిర్వహించిన పరీక్షల్లో 1224 మందికి అభ్యర్థులకు గాను 1062 మంది హాజరు కాగా వీరిలో 296 మంది దేహదారుఢ్య పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. 162 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షలు సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తి పారదర్శకంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించినట్లు తెలి పారు. గ్రౌండ్‌లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

## కోర్టు సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు: హైకోర్టు జడ్జి రాధారాణి

కోదాడ టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



స్థానిక కోర్టులో సమస్యల పరిష్కారానికి, నూతన భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయడంతో పాటు అర్హత కలిగిన డిమాండ్లను నెరవేర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హైకోర్టు జడ్జి, జిల్లా పోర్టుఫోలియో జడ్జి రాధారాణి హామీ ఇచ్చారు. పోర్టుఫోలియో జడ్జిగా నియమితులైన సందర్భంగా ఇటీవల కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమెను కలిసి కోర్టును సందర్శించాలని కోరారు. వారి విజ్ఞప్తి మేరకు ఆదివారం ఆమె కోదాడ కోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా కోర్టు పరిసరాలు, పాత కోర్టు స్థలం, బార్ అసోసియేషన్ రూం, న్యాయమూర్తుల నివాస భవనాల నిర్మాణానికి కేటాయించిన స్థలాలను పరిశీలించారు. ఈ క్రమంలో న్యాయవాదులు తమ సమస్యలను ఆమెకు వివరించారు. కోర్టు భవనం నిర్మాణానికి నిధులు రాకపోవడంతో సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. సబ్‌కోర్టు ఏర్పాటు కాక న్యాయవాదులు, కక్షిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆమెకు వివరించారు. గతంలో మాదిరిగా మేళ్లచెరువు కోర్టు పరిధిని తిరిగి తమ కోర్టు పరిధిలోకి తీసుకురావాలని కోరారు. నూతన కోర్టు నిర్మాణానికి వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన జడ్జి మాట్లాడుతూ హైకోర్టు పరిధిలోని అంశాలను పరిశీలించి వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం జడ్జి రాధారాణిని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు, మహిళా న్యాయవాదులు, పలువురు న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ జడ్జి గౌతమ్ ప్రసాద్, కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జునరావు, ఉపాధ్యక్షుడు అబ్దుల్ రహీం, ప్రధాన కార్యదర్శి సిలివేరు వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు ఎలక సుధాకర్‌రెడ్డి, ఎస్ఆర్‌కె మూర్తి, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మేకల వెంకట్రావ్, పలువురు జూనియర్ న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణాలకు స్థలాలు కరువు

**ఒకటి మాత్రమే ప్రారంభం..**

మండలంలో 38 గ్రామపంచాయతీలు ఉండగా మొత్తం ఆవాస గ్రామాలు 21 మొత్తం కలిపి 59 ఆవాస గ్రామాలు ఉన్నాయి. ఇప్పటికి మండలంలోని సింగరాజుపల్లి గ్రామపంచాయతీలో గ్రామానికి పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలంలో ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణాన్ని మాత్రమే దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ చేతులమీదుగా ప్రారంభించారు. క్రీడా ప్రాంగణంలో వాలీబాల్,కోకో కోర్టులు, సింగిల్, డబుల్ బార్లు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం క్రీడాకారులకు కోర్టు ఉపయోగంలో ఉన్నది కాగా రామాంతరపూర్, కందుకూరు, దాసరి నెమలిపూర్, తవక్లాపూర్ గ్రామాలలో ప్రభుత్వ స్థలాల్లోనూ ఏర్పాటు చేయగా గోనబోయినపల్లి, జేత్యా తండా, కాలియాతండా, బొగ్గులదోన,బ్రాహ్మణపల్లి, ఎర్రగుంటపల్లి తో సహా 16 గ్రామపంచాయతీల గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు ప్రక్రియ దశలో ఉన్నాయి.

**స్థలాన్ని బట్టి నిధులు...**

క్రీడా ప్రాంగణానికి దొరికిన స్థలాన్ని బట్టి నిధులు మంజూరు చేస్తున్నారు. ఈ మైదానాలలో కబడ్డీ,కోకో, హైజంప్, లాంగ్‌జంప్, వాలీబాల్ కోర్టులు, వ్యాయామాల కోసం సింగల్ బార్,డబుల్‌బార్లు ఏర్పాటుచేసే స్థలాన్ని బట్టి రూ.2.60 లక్షల నిధులు మంజూరు చేస్తారు. ఈ నిధులతో క్రీడా మైదానాల్లో మట్టిని పోసి చదును చేయడం బోర్డులు ఏర్పాటు చేయడం కోర్టులు వేయడం వ్యాయామాల కోసం బార్లు వేయడం చేయాలి. ఎక్కడ కూడా అన్ని క్రీడలకు కావాల్సిన కోర్టులు వేయడానికి స్థలాలు దొరకడం లేదు దీనితో ఒక్క క్రీడకు సరిపడా స్థలం ఉన్న క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడానికి అధికారులు సన్నాహకాలు చేస్తున్నారు.

**స్థలాల కోసం అన్వేషిస్తున్నాం.. ఎంపిడిఓ గిరిబాబు**

మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ స్థలాల కోసం అన్వేషిస్తున్నామని, ఇప్పటికే మండల తహశీల్దార్ ప్రభుత్వ స్థలాలు ఏ గ్రామాల్లో ఎక్కడ ఉన్నాయో వివరాలు కావాలని కోరుతూ లేఖను అందజేసినట్లు డిండి ఎంపిడిఓ గిరిబాబు వెల్లడించారు.దీనిపై ప్రతి నెలా పంచాయతీ కార్యదర్శులతోనూ సమీక్షిస్తున్నమని, 59 ఆవాస గ్రామాలకు గాను ఇప్పటివరకు 5 పూర్తి కాగా మరో 16 గ్రామపంచాయతీలకు ప్రతిపాదనలు చేశామన్నారు. ఒక్క ఆట ఆడే స్థలం ఉన్న క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తాం ఇంకా 38 గ్రామపంచాయతీలు ప్రభుత్వ స్థలాల కోసం అన్వేషిస్తున్నమని, త్వరలోనే అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ వివరించారు.

# భాషా పండితుల సహాయ నిరాకరణ విరమణ

**నేటి నుండి 9, 10 తరగతుల బోధన కొనసాగింపు**

**సమస్యల పరిష్కారానికి మంత్రి సబిత హామీ**

నడిగూడెం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూలు ప్రకటించి ధరఖాస్తులను స్వీకరించింది. సీనియారిటీ లిస్టులను కూడా సిద్ధం చేశారు. కోర్టు ఆదేశాల మేరకు 317 జీవోపై బదిలీ అయిన ఉపాధ్యాయులు సైతం తిరిగి బదిలీలకు ధరఖాస్తులు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. మార్చి 14 వరకు బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తిగావించేందుకు ఒక వైపు ప్రభుత్వం మరో వైపు అధికారులు ప్రణాళికాబద్దంగా చర్యలు చేపట్టారు. ఈ నేపద్యంలో కొందరు ఉపాధ్యాయులు కోర్టును ఆశ్రయించగా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను మార్చి 14 వరకు నిలిపివేయాలని కోర్టు స్టే ఇవ్వడంతో ప్రభుత్వం ప్రక్రియను నిలిపివేసింది. ఈ క్రమంలో భాషా పండిట్స్ తమకు కూడా పదోన్నతులు కల్పించాలని డిమాండ చేశారు. మూడు దశాబ్దాలుగా పదోన్నతులు లేక నష్టపోతున్నందున తమకు అవకాశం ఇవ్వాలని సహాయ నిరాకరణ కార్యక్రమాన్ని ఈ నెల 1న ప్రారంభించారు. జాబ్ చార్ట ప్రకారం 9, 10 తరగతులు భోదించాల్సిన అవసరం లేదని పేర్కొంటూ భోదన నిలిపివేశారు. దీంతో విద్యార్థులు తెలుగు, హిందీ, ఉర్దూ సబ్జెక్టుల పరంగా నష్టపోయారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపద్యంలో 9, 10 తరగతుల భోదన నిలిపివేయడంతో సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో నలుగురు భాషా పండితులను ఆయా జిల్లాల విద్యాశాఖ అధికారులు సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. సమస్యను పరిష్కరించకపోగా సస్పెండ్ చేస్తారా అంటై భాషా పండిట్స్‌లో ఆందోళన మొదలైంది. స్పందించిన పండిత జెఎసి నాయకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డిని కలిసి సమస్యను చర్చించారు. భాషా పండిట్స్ కేసు కోర్టులో ఉన్నందున న్యాయనిపుణులతో చర్చించి కేసు పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి సబిత పండిత జెఎసి నాయకులకు హామీ ఇచ్చారు. పలువురు భాషా పండితులపై తీసుకున్న చర్యలను కూడా ఉపసంహరింపజేస్తామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా అన్ని కేడర్స్‌తో పాటే ఇదే షెడ్యూల్‌లో భాషా పండితులకు కూడా పదోన్నతులు కల్పించాలని జెఏసి నాయకులు కోరారు. ఇందుకు ఆర్డినెన్స్ తీసుకురావాలని కోరారు. ప్రపంచ తెలుగు మహాసభల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ అమలు చేసేందుకు కట్టుబడి ఉంటామని మంత్రి సబిత వారికి హామీ ఇచ్చారు. జూన్ 12 నాటికి భాషా పండితులందరికీ పదోన్నతులు ఇవ్వాలని లేని పక్షంలో తిరిగి ఆందోళనలు చేపడతామని పండిత జెఎసి నాయకులు మంత్రికి విన్నవించారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో పేద విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి హామీ మేరకు నేటి సహాయ నిరాకరణ విరమించి తిరిగి 9, 10 తరగతులకు భోదన కొనసాగిస్తామని పండిత జెఎసి నాయకులు పలువురు పేర్కొన్నారు. ఏప్రిల్ 3 నుండి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈలోపే ఇంటర్నల్ మార్కులు నమోదులో భాగంగా టీమ్స్ ఆయా పాఠశాలలను సందర్శించనున్నారు. అన్ని సబ్జెక్టుల నోట్స్‌లను తనిఖీ చేసి ఇంటర్నల్ మార్కులు వెరిఫై చేయనున్నారు. ఈ క్రమంలోనే పండిట్ల సమస్య పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో భాషా పండితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆయుష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

అనంతగిరి, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త



మండలంలోని వసంతాపురం ఆవాస గ్రామమైన తెల్లబండతండాలో శ్రీ ఆయుష్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ పులిగండ్ల శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ భూక్యా నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు హనుమంతు వెంకటేశ్వర్లు శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు గద్దె శ్రీనివాసరావు, ఎండి పి. భాస్కర్ సిబ్బంది కలిసి గ్రామస్తులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. పేదలు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి భిక్షం, జలగం మోహన్‌రావు, గుగులోతు నెహ్రూ, గోలియా, అరుణ, ప్రమీల, కౌసల్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను నిర్వీర్యం చేస్తున్న బిఆర్ఎస్

అనంతగిరి, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను అమలు చేయకుండా ప్రజలకు లబ్ధి చేకూరకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్ విమర్శించారు. ఆదివారం మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలోని శక్తి కేంద్రంలో 159, 160, 161 బూత్‌లలో ప్రజా గోస - బిజెపి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలయ్యే సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. భవిష్యత్‌లో జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గద్దె దింపాలన్నారు. ఈ కార్యక్రమంలో వంగవీటి శ్రీనివాసరావు, చింతకుంట్ల సతీష్, పగిడి రామారావు, శీలం ఉపేందర్, దేవులపల్లి రమేష్, శీలం సైదులు, తోకల మల్సూరు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజి జయంతి వేడుకలు

కోదాడ టౌన్, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త



ఛత్రపతి శివాజీ మహరాజ్ 393వ జయంతి సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ చరిత్ర నేటి యువతకు ఆదర్శమన్నారు. కేవలం క్షత్రియులే రాజ్య పాలకులుగా పరిగణించే రోజుల్లో శూద్ర వర్గానికి చెందిన శివాజీ మొఘలులపై పలు యుద్ధాల్లో గెలవడమే కాకుండా పీష్వాల కుట్రలను చేధించి స్వరాజ్య స్థాపన చేసి కుల, మత, వర్గ విభేదాలు లేకుండా పాలన సాగించడం గొప్ప విశేషమన్నారు. నేటి మత ఛాందసవాదులు ఆయనను మతానికి అంటగట్టి ఓటు బ్యాంకు కోసం వాడుకుంటున్నారని విమర్శించారు. హిందూ సామ్రాజ్య స్థాపకుడిని ముస్లింలకు దూరం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సాలె రామారావు, చింతల రమేష్, గుండ్ల మదన్‌గౌడ్, అంతటి జ్యోతి, గుంటి రవి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

కోదాడ రూరల్, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త

మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలోని ప్రాచీన భ్రమరాంబ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానంలో మహా శివరాత్రి వేడుకల్లో భాగంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి జరిగిన మహన్యాసపూర్వక రుద్రాభిషేకాలు అనంతరం స్వామి వారిని, అమ్మవారిని కళ్యాణమూర్తులుగా ముస్తాబు చేశారు. ముందుగా అమ్మవారిని పల్లకిలో స్వామి వారిని నంది వాహనంపై వేంచింపజేసి దివిటీ ఉత్సవం, ఎదుర్కోళ్ల కన్నుల పండుగగా జరిపారు. దేవాలయ అర్చకులు రెంటాల పుల్లేశ్వరశర్మ,



వేదపండితులు కొంకపాక పురుషోత్తమశర్మ, మహంకాళి రాకేష్‌శర్మ, ప్రవరాఖ్యశర్మ వేదమంత్రాలతో కన్నుల పండుగగా స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించారు. శ్రీనివాసరావు - మీనా, ఉపేందర్ - సంగీత, వేణు - కృష్ణకుమారి, సత్యనారాయణ - సునీత, సందీప్ - గాయత్రి, ప్రవరాఖ్య - భార్గవి దంపతులు స్వామి, అమ్మవార్లకు నూతన పట్టువస్త్రాలను సమర్పించారు. గుండపునేని వెంకట సత్యనారాయణ, భారత్ కుటుంబ సభ్యులు స్వామి వారికి వెండి శటారి, వెండి పళ్లెం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, దేవాలయ కమిటీ సభ్యులు నందుల శాస్త్రి, హనుమంతరావు, చిల్లా వెంకటేశ్వర్లు, నాగరాజు, నర్సయ్య, కోటేశ్వరరావు, మధు, కొండలు, యాదగిరి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కలకోవలో వేదామృతం నీరా ఫెస్టివల్ నిర్వహణ

మునగాల, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త

మండల పరిధిలోని కలకోవ గ్రామంలో ఆదివారం కొంపల్లి వెంకట్‌గౌడ్, సర్పంచ్ కొంపల్లి సుజాత వీరబాబు ఆధ్వర్యంలో వేదామృతం నీరా ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ, ప్రముఖ వాగ్గేయకారుడు, రచయిత గోరేటి వెంకన్న ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కల్లు అనేది నీరామృతం అని, దీని వలన మానవునికి ఆరోగ్యపరమైన ఔషధ గుణాలు చేరుతాయన్నారు. కల్లును వేదామృతం పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెలుగులోకి తీసుకువచ్చిందన్నారు. అంతర్జాతీయ కార్టూనిస్టు శంకర్ మాట్లాడుతూ గీత వృత్తిలో ఉండి ప్రమాదాలకు గురైన వారికి ప్రభుత్వం అండదండలందిస్తూ పన్నులు తగ్గించి వారిని ప్రోత్సహిస్తుందన్నారు. ప్రభుత్వం మరిన్ని ప్రోత్సాహకాలతో గీత కార్మికులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, హోమియో వైద్యులు సురేంద్ర రాజు, పున్న కృష్ణమూర్తి, రఘురాములు, మునాస్ వెంకట్, మోహన్‌రిషి, వేనేపల్లి పాండురంగారావు, కుడుముల ఏడుకొండలు, బండారు శంకర్, శ్రీశైలం, సురభి శేఖర్‌గౌడ్, బెల్లంకొండ వీరబాబు, సురభి చంద్రశేఖర్, చిర్ర రాజు, ఎంపిటిసి గన్నా భవాని



నర్సింహరావు, గౌడ సంఘం నాయకులు అమరగాని వీరభద్రం, మండవ చిన్న సైదులు, బెల్లంకొండ చిన్నపాపయ్య, అనంతు శ్రీను, తొ ఒడల ఉపేందర్, సైదులు, మండవ నిరంజన్, సురభి మోహన్‌రావు, తొ ఒడల లింగయ్య, మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తారకరత్న మృతి బాధాకరం


కోదాడ రూరల్, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త



తెలుగు సినీ నటుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు నందమూరి తారకరత్న మృతి బాధాకరమని కోదాడ టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంతో భవిష్యత్ ఉన్న తారకరత్న త్వరగా కోలుకుని క్షేమంగా మనందరి మధ్యకు తిరిగి వస్తారనుకున్న సమయంలో చిన్న వయస్సులోనే మన నుండి దూరం కావడం బాధాకరమన్నారు. ఆయన ఆకస్మిక మరణం సినీ రంగంతో పాటు తెలుగుదేశం పార్టీకి, ఎన్‌టిఆర్ అభిమానులకు తీరని లోటన్నారు. అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని రెండు నిమిషాలు మౌనం పాటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పిడతల శ్రీనివాసరావు, నాయకులు ముత్తినేని సైదేశ్వరరావు, సాతులూరి గురవయ్య, ఉన్నం హనుమంతరావు, కోదాటి గురవయ్య, జనపనేని కృష్ణారావు, చాపల శ్రీను, కొండా సోమయ్య, కోదాడ రేవంత్‌రెడ్డి, సజ్జా రామ్మోహన్, కొల్లు సత్యనారాయణ, చల్లా బాబు, గద్దె మురళి, గౌని శ్రీనివాస్ గౌడ్, జనార్దన్‌రెడ్డి, ఏటుకూరి సురేష్, వనపర్తి నాగేశ్వరరావు, బండారు వెంకటేశ్వర్లు, షేక్ హబీబ్, బేకుమట్ల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## బాలకోటేశ్వరస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

అనంతగిరి, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలోని శ్రీ బాలకోటేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణాన్ని శనివారం అర్ధరాత్రి ఘనంగా భక్తిశ్రద్ధలతో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ఘనంగా కన్నులపిండుగా నిర్వహించారు. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఇందిర దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే తలంబ్రాలతో నడిగూడెం మండలంలోని వల్లాపురం గ్రామంలోని ఆంజనేయస్వామి చనుపల్లి బాలకోటేశ్వరస్వామి ఆలయం వరకు తలంబ్రాలతో ఊరేగింపుగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో చనుపల్లి, వల్లాపురం, జక్కేపల్లి గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

## రూ. 50 వేలు విరాళం

నడిగూడెం, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త



స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. మంచిర్యాల జిల్లా జన్నారం గ్రామానికి చెందిన సామా లింగన్న పద్మావతిల కుమారుడు రోహిత్‌కుమార్, ప్రియాంక దంపతులు ఆదివారం రూ. 50 వేలు విరాళంగా అందజేసినట్లు శ్రీ సాయి సేవా సమితి ట్రస్టు అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు, కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, శాశ్వత గౌరవ సలహాదారులు పసుపులేటి భిక్షం తెలిపారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు.

## కన్నుల విందుగా శివపార్వతుల కళ్యాణం

నడిగూడెం, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)

మండలంలోని వల్లాపురం గ్రామంలో శ్రీ బాలకోటేశ్వరస్వామి ఆలయంలో శనివారం రాత్రి శివపార్వతుల కళ్యాణం అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కన్నులవిందుగా తిలకించారు. వల్లాపురం, చనుపల్లి, జక్కేపల్లి తదితర గ్రామాల నుండి భక్తులు కళ్యాణంలో పాల్గొన్నారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఇందిర దంపతులు శివపార్వతులకు పట్టువస్త్రాలను సమర్పించి పీటలపై కూర్చున్నారు. తలంబ్రాలతో ఎమ్మెల్యే దంపతులు ఆలయానికి వచ్చి కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## జాబ్‌మేళా పోస్టర్లు ఆవిష్కరణ

నడిగూడెం, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)



విద్యావేత్త, తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 25న కోదాడలో నిర్వహించే మెగా జాబ్‌మేళాను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం నడిగూడెంలో శశిధర్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో పోస్టర్లను విడుదల చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువతీ యువకులు మెగా జాబ్‌మేళాలో పాల్గొనవచ్చని యువసేన సభ్యులు దున్నా ప్రవీణ్ కుమార్ తెలిపారు. 72 కంపెనీలలో 9 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు గాను జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెలకు రూ. 15 వేల నుండి లక్ష రూపాయల వరకు వేతనం ఉంటుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు గాను శశిధర్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు నోసిన రవి, సాయి, వంశీ, కరుణాకర్, సతీష్, సందీప్, మల్లిఖార్జున్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సమాజ హితం కోసం పోరాడాలి

మునగాల, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)



ప్రతి ఒక్కరు సమాజ హితం, సనాతన ధర్మం కోసం పాటుపడాలని సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని నర్సింహపురం గ్రామంలో సందేశాత్మక లఘు నృత్య రూపకం చౌటపల్లి గ్రామానికి చెందిన రంగస్థల కళాకారులు డాక్టర్ గుంటి పిచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ తల్లిదండ్రుల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండి వృద్ధాప్యంలో వారిని కంటికి రెప్పలా చూసుకోవాలన్నారు. విద్యార్థులు, యువత చిన్నతనం నుండే సామాజిక సేవాభావాన్ని అలవర్చుకోవాలని ఇలాంటి సందేశాత్మక లఘుచిత్రాల ద్వారా సమాజంలో మార్పు కోసం ఉపయోగ పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముందుగా ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇటీవల గుంటి పిచ్చయ్యకు ఐఆర్‌డబ్ల్యుఆర్ సంస్థ సూపర్ స్టార్ బెస్ట్ అచీవ్‌మెంట్ అవార్డును ప్రకటించిన సందర్భంగా వారికి మెమొంటో ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో బారి లక్ష్మయ్య, చెర్విపల్లి పిచ్చయ్య, బారి సతీష్, లింగయ్య, కిన్నెర సరోజన, వెంకట్రావమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ జీవితం స్ఫూర్తిదాయకం

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)



స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని గడిపిన ఛత్రపతి శివాజీ గొప్పతనాన్ని జాతి ఎన్నటికీ మరువదని ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు భూతల భిక్షపతి, జిల్లా అధ్యక్షులు కంటాల సత్యనారాయణ అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతిని ఆదివారం మండలంలోని ఆరెగూడెం గ్రామంలో ఆరె స oక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం శివాజీ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసిన ధీరుడు ఛత్రపతి శివాజీ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మురాల విజయ్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు మురాల లింగస్వామి, ప్రధాన కార్యదర్శి నాగంపల్లి కిషోర్, వార్డు సభ్యులు సాపిడి సోమయ్య, సింధె ఆంజనేయులు, మురాల తిరుమలయ్య, మోకిడి మణెమ్మ, నాయకులు లడే రాములు, మురాల గోపయ్య, మోకిడి రవీందర్, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ ఆశయాలను నెరవేర్చాలి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)



హిందూ సంస్కృతిని పరిరక్షిస్తూ జనరంజక పాలన చేసిన ఛత్రపతి శివాజీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్, పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ అన్నారు. ఛత్రపతి శివాజీ మహార్ 393వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని ఆరెగూడెం గ్రామంలోని శివాజీ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మరక్షణ కోసం శివాజీ చూపిన బాట కొట్లాది మందిలో స్ఫూర్తిని నింపిందని ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామలింగస్వామి, ప్రధాన కార్యదర్శి నాగంపల్లి కిషోర్, నాయకులు నాగలగాని శ్యాంసుందర్, సింధె ఆంజనేయులు, శ్రీనివాస్, శేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)



ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఛత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం గౌరవాధ్యక్షులు ఏరుపుల ఆనంద్, అధ్యక్షులు అనగంటి సురేష్‌లు శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ తన పాలనలో అనేక నూతన సంస్కరణలు తీసుకువచ్చి ప్రజారంజక పాలన చేశారన్నారు. మొఘల్ సామ్రాజ్యాన్ని పతనం చేసి హిందూ సామ్రాజ్యాన్ని నిర్మించిన భరతమాత ముద్దుబిడ్డ శివాజీ అని కొనియాడారు. అంతకు ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు

చిట్యాల, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)



బిఎస్పీ చిట్యాల మండల కమిటీ, నకిరేకల్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతిని చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంగా ఘనంగా నిర్వహించారు. బైక్ ర్యాలీ నిర్వహించి శివాజీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు, జిల్లా ఇంచార్జి ఆదిమళ్ల గోవర్ధన్, పంబాల అనిల్, జిల్లా ఈసీ మెంబర్ గ్యార మారయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తుల కాన్షీరాం, జిల్లా మహిళా కన్వీనర్ పోకల ఎలిజబెత్, నియోజకవర్గ అధ్యక్షుడు ఏరసాని జంగయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షులు పావిరాల నర్సింహయాదవ్, మండల అధ్యక్షురాలు చుక్క పూజిత, రామన్నపేట మండల అధ్యక్షులు మేడి సంతోష్, నార్కెట్‌పల్లి మండల అధ్యక్షులు చెరుకుపల్లి శాంతికుమార్, నకిరేకల్ మండల అధ్యక్షులు చెట్టిపల్లి శంకర్, రామన్నపేట కోశాధికారి రమేష్, గద్దపాటి రమేష్, బిఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితునికి ఆర్థిక సహాయం

మునగాల, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)



మండల కేంద్రానికి చెందిన నాగుల నారాయణ గత నెల 20వ తేదీన సిద్దిపేటలో రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం వేగంగా ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కాలు విరిగి నరం కట్ అవడంతో వైద్య చికిత్స అనంతరం స్వగ్రామంలో ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈ క్రమంలో జీవనోపాధిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆదివారం నారాయణ 2002-03 విద్యా సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు రూ. 37 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తమ స్నేహితుడి కుటుంబానికి తోడుగా అండగా ఉంటామని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో అభిషేకాలు

నడిగూడెం, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)

మండలంలోని వల్లాపురం గ్రామంలో శ్రీ బాలకోటేశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా ఆదివారం స్వామి వారికి అభిషేకాలను ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ నెల 22 వరకు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రతి రోజు అభిషేక కార్యక్రమాలతో పాటు స్వామి వారి ఊరేగింపు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి అభిషేకాల్లో పాల్గొన్నారు. ఐదు రోజుల పాటు జాతర ఘనంగా జరుగుతుంది. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం, అనంతగిరి, నడిగూడెం మండలాల నుండి భక్తులు జాతరకు తరలివస్తారు. ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులవుతారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## బియ్యం అందజేత

చిట్యాల, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)



మున్సిపాలిటీ పరిధిలోని ముత్యాలమ్మ గూడెం రెండవ వార్డుకు చెందిన వేముల మారయ్య దశ దినకర్మ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు బిజెపి నాయకుడు శేపూరి రవీందర్ 50 కెజిల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకుడు పల్లపు బుద్ధుడు, యువజన నాయకుడు అమరోజు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం

చౌటుప్పల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో 49వ వార్షిక మహా శివరాత్రి మహోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఉత్సవ నిర్వాహకులు ఉప్పల కృష్ణ-కుసుమ, ఉప్పల అశోక్-పద్మల లచే శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తజనుల జయజయ ధ్వనులు, ఆలయ ప్రధాన పూజారి పెద్ది సుధాకర్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు పెద్ది క్రిష్ణ కిషోర్‌శర్మ, రాఘవేంద్రలు కల్యాణాన్ని కడు కమనీయంగా నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, ఆలయ కమిటీ కౌన్సిలర్లు కాంశెట్టి శైలజ భాస్కర్, సందగళ్ల విజయ సతీష్, పోలోజు శ్రీధర్‌బాబు, కొరగోని లింగస్వామి, తాడూరి శిరీష పరమేష్, ఆలయ కమిటీ ప్రతినిధులు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, కాసుల వెంకటేశం, ఊడుగు మల్లేశం, రమేష్, మునుకుంట్ల సత్యనారాయణ, జక్కర్తి శేఖర్, మంచికంటి భాస్కర్‌గుప్తా, ఊర కృష్ణమూర్తి, సకిలం రాజేంద్ర ప్రసాద్, ఉప్పల కేధారినాధ్, కొంపల్లి సత్యనారాయణ తదితరులున్నారు.

## తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

**: బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా॥ప్రకాష్‌రెడ్డి**

చౌటుప్పల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



రానున్న రోజుల్లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా॥ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆరెగూడెం, పెద్దకొండూరు ఎంపిసిటిల స్థానాల శక్తి కేంద్రాల పరిది .లోని గుండ్లబావి, పెద్దకొండూరు, ఆరెగూడెం గ్రామాల్లో కార్నర్ మీటింగ్‌లు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు రిక్కల సుదాకర్‌రెడ్డి, దూడల భిక్షంగౌడ్, పెద్దిటి బుచ్చిరెడ్డి, మునగాల తిరుపతిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, కాయితి రమేష్‌గౌడ్, బద్దం కొండల్‌రెడ్డి, పెద్దిటి చంద్రారెడ్డి, కృష్ణ, మహిపాల్‌రెడ్డి, సత్తిరెడ్డి, బాల్‌రెడ్డి, కట్ట కృష్ణ, చినుకని మల్లేశం, అయిలయ్య, నందగిరి రమేస్, మహేష్, జంగారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కృష్ణ తదితరులున్నారు.

## రుద్రవెల్లిలో క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభం

బీబీనగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం రుద్రవెల్లి గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్స్‌ను ఆదివారం బిజెపి నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్ ప్రారంభించారు. అఈనతంరం క్రికెట్ టోర్నమెంట్స్‌లో పాల్గొనే క్రీడాకారులకు జెర్సీ స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి భేషజాలు లేకుండా సమన్వయంతో క్రీడా పోటీలను నిర్వహించుకోవాలన్నారు. ఇలాంటి గ్రామ స్థాయి క్రీడలతో యువలతో ఐక్యంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు.

## కన్నుల పండుగగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

చౌటుప్పల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ పార్వతీ పరమేశ్వర్లు కల్యాణ వేడుకలను కడు కమనీయంగా నిర్వహించారు. కల్యాణ వేడుకలను సూరపల్లి లలిత శంకరయ్యల కుమారులు సూరపల్లి శివ-పావని, దేవస్థాన అధ్యక్షులు గోశిక నర్సింహా- వెంకటలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గోవిక బావనారుషి-దివ్యల దంపతులచే ఆలయ అర్చకులు గంజి నర్సింహులు కల్యాణం కడు కమనీయంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడి రాజు, కౌన్సిలరు పోలోజు శ్రీధర్‌బాబు, ధర్మకర్తలు చిక్క నర్సింహా, బడుగు శ్రీరాములు, గుర్రం వెంకటేశం, వనం ధనుంజయ్య, గుర్రం పాండురంగం, గంజి వెంకటేంశం, బడుగు సుజాత, రుద్ర యాదగిరి, పాపని రామకృష్ణ, అప్పం జనార్ధన్, నోముల శ్రీలత తదితరులున్నారు.

## గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

బీబీనగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం రాఘవాపురంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఆర్‌పిఎల్-3 గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్‌లో గెలుపొందిన విజేతలకు బిఆర్‌ఎస్‌వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ సౌజన్యంతో ద్వితీయ బహుమతి గెలుపొందిన క్రీడాకారులకు రూ.15 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలు యువత మానసికంగా ఉల్లాసంతో పాటు శారీరక ధృఢత్వం కోసం దోహదపడుతాయన్నారు. ప్రతి క్రీడాకారుడు తన చదువుతో పాటు క్రీడల్లో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి విజయం కోసం పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, అశోక్, బండారు ఆగమయ్యగౌడ్, సుర్వి జంగయ్య, గ్రామ పెద్దలు తదితరులున్నారు.

## ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**: గూడూరు నారాయణరెడ్డి**

బీబీనగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త




ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని రాఘవాపురం గ్రామంలో ప్రజా గోస బిజెపి బరోసా కార్నర్ మీటింగ్ శక్తి కేంద్రం ఇంచార్జీ పోటోళ్ల శ్యామ్‌గౌడ్ ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజల్లో భరోసా కల్పించడానికి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, సర్పంచులు రక్తని స్వప్న కృష్ణ, ధర్మ బస్వారెడ్డి, భూత్ అధ్యక్షులు నర్సిరెడ్డి, బాలస్వామి, ఆంజనేయులు, సంతోష్, తిరుమని నరసింహా తదితరులున్నారు.

## ఉత్సాహ భరితంగా పెద్ద సైజు ఎద్దుల పందేలను ప్రారంభించిన ఎమ్మెల్యే శానంపూడి

మేళ్ళచెరువు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ ్వరి సమేత స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ఆవరణలో భారీ స్థాయిలో ఏర్పాటు చేసిన ఎద్దుల పందెముల కోర్టులో ఆదివారం పెద్ద సైజు ఎద్దుల పందెములను హుజూర్‌నగర్ నియోజక వర్గ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పందిళ్లపల్లి శంకరరెడ్డి,వర్రావెంకట రెడ్డిలు మాట్లా డుతూ ఐదురోజుల పాటు ప్రతిరోజు జరిగే ఎద్దుల పందెముల, రైతుల సంబరాలలో గెలుపొందిన ఎద్దుల పోషకులకు భారీ స్థాయిలో నగదు బహుమతులు, రెండు ట్రాక్టర్లు, రెండు బుల్లెట్లు అందజేస్తామని హర్ష ధ్వానాల మధ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎద్దుల పోషకులు, వ్యవ సాయదారులు, రైతులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చేతివృత్తిదారులకు పనులు కల్పించాలి

తిరుమలగిరి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



అర్ధాకలితో అలమటిస్తున్న చేతి వృత్తిదారులకు ఉపాధి కలి ్పంచి అర్హులైన వారందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని జిఎంపిఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మున్సి పాల్టీకేం ద్రంలోని చేతివృత్తిదారులను కలుసుకొని వారి సమస ్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతివృత్తులపై ఆధారపడి బతికే కమ్మరివారిని ప్రభుత్వం ఆదుకొని ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షల ఆర్ధికసహాయం చేయాలని కోరారు. చేతివృత్తి దారులందరికీ దళితబంధులాగా చేతివృత్తుల బంధు ఇవ్వాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేకసంక్షేమపథకాలు వారికి వర్తింపజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార య్రక్రమంలో కమ్మరి నర్సయ్య, బ్రహ్మం, నాగాచారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణలో పాల్గొన్న ఎమ్మెల్యే

చింతలపాలెం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండలపరిధిలోని కిష్టాపురం గ్రామంలో ఉల్లి సీతయ్య (లైన్‌మెన్), సీతారావమ్మ మనువడు, మనుమరాలు నూత న పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ వేడుకలలో ఆదివారం ఎమ్మెల్యే సైదిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిరంజీవులు ఇరువురిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. శ్రీవల్లి, మణిదీప్ పిల్లల తల్లిదండ్రులు ఉల్లి వాసు, భార్య వీరమ్మ ఎమ్మెల్యేకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్య క్రమంలో జడ్‌పిటిసి చింతారెడ్డి చంద్రకళ, డిసిసిబి డైరెక్టర్ రంగాచారి, నక్కగూడెం ఎంపిటిసి సైదిరెడ్డి, నాయకులు పప్పుజాన్, బాల్‌రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులుపాల్గొన్నారు.



## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్య లక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూ జలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యా ణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు,కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణ చార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ఆదిదంపతుల కళ్యాణ మహోత్సవం

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)**

ఆదిదంపతులు సృష్టి స్థితి లయకారకుడు ఆదిగురువు పరమేశ్వరునికి జగన్మాత పార్వతీ దేవికి మహాశివరాత్రి పర్వదిన వేడుకలలో భాగంగా నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. శనివారం రాత్రి ఆలయ ప్రధానార్చకులు నిడిగొండ భగవాన్ శర్మ అర్చకత్వంలో ఆలయ కమిటీ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో అత్యంత వైభవంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అంతకుముందు మేళతాళాలతో శివనామస్మరణలతో స్వామి అమ్మవార్ల ఎదుర్కోల కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరిగింది. అనంతరం కళ్యాణ ఘట్టాలను, ఉపవాస దీక్షతో స్వామి వారి కళ్యాణోత్సవాన్ని



తిలకించడంవల్ల కలిగే పుణ్య ఫలం గురించి వివరిస్తూ ఆద్యంతం ఎంతో భక్తిమయంగా ఉత్సవం కొనసాగింది. వధూవరులుగా ముస్తాబైన స్వామి అమ్మవార్లను ఆలయం ప్రక్కనే గల కళ్యాణ మంటపంలో కళ్యాణోత్సవానికి తర్లి దిద్దగా వారి శోభను కనులారా చూసి తరించారు గ్రామస్తులు. ఉదయం నుండి ఆలయంలో అభి షేకములు, పూజార్చనలు నిర్వహించిన భక్తులు రాత్రి స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొని తలంబ్రాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు ముత్యాల తలంబ్రాలు , పట్టువస్త్రాలు సమ ర్పించారు. గ్రామ పెద్దలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను కొలుచుకున్నారు. అనంతరం లింగోద్భవ అభిషేకమును గర్భాల యంలో భక్తి శ్రద్ధలతో నిర్వ హించారు. నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాలలో చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి ఉండ్ర భాగ్యమ్మ, శ్రీనివాసాచారి, గర్దాసు వెంకన్న, రాములు, పసునూరి పాండు రంగయ్య, దోసపాటి విష్ణుమూర్తి, బండారు శ్రీనివాసులు, గంప నాగభూషణమ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)**



శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని హిందు ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటానికి హిందు ధర్మ పరిరక్షణ సమితి మండల అధ్యక్షులు పాల్వాయి రమేష్‌తోపాటు పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు కాల్వ సైదులు, దేవిరెడ్డి నాగిరెడ్డి, పాల్వాయి పృధ్వి, ఎడవెల్లి సైదిరెడ్డి, కడియం సతీష్, వెన్నం సురేష్, రాగిరెడ్డి సూర్యతేజారెడ్డి, సంకలమద్ది సత్య నారాయణరెడ్డి, కొంతం నాగిరెడ్డి, బాల వెంకటేశ్వర్లు, వి.రామూ ర్తి, తాళ్ల నరేందర్‌రెడ్డి, తాటికొండ పరమేశ్వర్‌రెడ్డి, చారగుండ్ల సైదులు, బాలెన వెంకటకృష్ణ, సరికొప్పుల నాగేశ్వరరావు, ఎ.నర్సిరెడ్డి, పుల్లెంల సైదులు, రాచకొండ శ్రీను, సాయి, ఈశ్వర్, ఊట్కూరి నటరాజ్,లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి నిజమైన ఆదర్శం శివాజి చరిత్ర

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)**


ఒక సామాన్యమైన కుటుంబంలో జన్మించి ఎదురులేని రాజుగా ఎదిగిన ఛత్రపతి శివాజీ నేటి సమాజానికి నిజమైన ఆదర్శం కానీ సినిమా నటులు, రాజకీయ నాయకులు కాదు అని నార్కట్ పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, నల్లగొండ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డిలు అన్నారు. ఆదివారం శివాజి జయంతి సందర్భంగా మండల కేంద్రంలో మండల యువత ఆధ్వర్యంలో నిర్వహించిన శివాజి జయంతి వేడుకలలో వారు పాల్గొని మాట్లాడారు. అంతకుముందు గ్రామ ప్రధాన కూడళ్ళలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొని యువతలో ఉత్సాహాన్ని కలిగించారు. శివాజి జీవితాన్ని గురించి మాట్లాడుతూ ఒక సాధారణ కుటుంబంలో పుట్టిన శివాజి అఖండ సామ్రా



జ్యాన్ని స్థాపి ంచి ఛత్రపతిగా పట్టాభిషిక్తుడు కావడం అనేది ప్రతీ భారతీయుడు స్ఫూర్తిగా తీసుకోవాల్సిన మహా నాయకుడు శివాజి. 17 ఏళ్ల లేత ప్రాయంలో మొదటి సారి కోటను జయించి ప్రారంభించిన తన జైత్రయాత్రలో 50 సంవత్సరాల వయసునాటికి 300 కోటల నుజయించడమే కాకుండా ఏ రాజ్యానికి లేనటువంటి బలమైన సైనిక వ్యవస్థను ఏర్పాటు చేసుకుని విదేశీ దాడులలో ఛిన్నాభిన్నమైన వ్యవస్థలను క్రమబద్దీకరించి ప్రాంతాలకు, భాషలకు , భిన్నసంస్కృతులను, సాంప్ర దాయాలను ఏక ఛత్రం క్రిందకు తీసుకుని రావడంలో విజయం సాధించిన మహానాయకుడని వారు కొనియాడారు. ఒక సామాన్య కుటుంబంలో నిజాం షాహీలు, బీజాపూర్ సుల్తానులు, మొఘల్ రాజులను ఎందరినో ఓడించిన ఆయన మనందరికీ నిజమై ఆదర్శం అని వారు అన్నారు. కార్యక్రమంలో మండల యువజన నాయకులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రియల్ హీరోకు సేవా పురస్కారం

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)**



సినిమాలలోనే కాకుండా నిజజీవితంలో కూడా రియల్ హీరో అయిన బాలీవుడ్ నటుడు సోనూ సూద్‌ను ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్న ఆయనను నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, భారత జాగృతి నకిరేకల్ ఇంచార్జ్ అధ్యక్షుడు డా॥టి.జి.లింగం గౌడ్, ఆ సంస్థ మహిళా ప్రెసిడెంట్ మరియు సెల్ఫ్ డిఫెన్స్ షీటీం కోఆర్డినేటర్ లక్ష్మీ సామ్రాజ్యంలు మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాలు మరియు పుష్పగుచ్ఛాలతో సత్కరించి పూలే జాతీయ సేవా పురస్కారం అందజేశారు. నేస్తం సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించి సంస్థ బ్రోచర్‌ను కూడా అందజేశారు.

## ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)**

ఇకపై ప్రతి సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండలతహసిల్దార్ వి.సరిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న విధంగాప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి కోరుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలస్థాయిలో ప్రజావాణి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఎంపిడివో, ఎంపివో, మండల వ్యవసాయాధికారి, మండల విద్యాధికారి, ఏపివో, ఏపిఎం, అన్నిశాఖల ఇంజనీరింగ్, మండలస్థాయి అధికారులు ప్రజావాణిలో అందుబాటులో ఉంటారని తెలిపారు. మండల ప్రజలు ప్రజావాణినిసది ్వనియోగం చేసుకోవాలని కోరారు.

## చెర్వుగట్టులో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)**

నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య మనవరాలు చి॥లక్ష్మీ సుధ పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మనుమరాలితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు పోతుల



పాటి రామలింగేశ్వర శర్మ వేదాశ్వీరచనాలు, స్వామి వారి తీర్ధ ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేసి చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. మనవరాలికి స్వామి వారి ప్రసాదాన్ని తినిపించి శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.

## శ్రీసంతాన కామేశ్వరి సమేత శంభులింగేశ్వరస్వామి మహా శివరాత్రి గ్రామోత్సవం వేడుకలు

**హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)**



మండలంలోని బూరుగడ్డ గ్రామంలో శ్రీసంతాన కామేశ ్వరి సమేత శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా శివపార ్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. తదనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిమట సైదులు, అర్చకులు గుంటిపల్లి రవికుమారాచార్యులు, భక్తులు తదితరులు పాల్గొనా ్నరు.

## సర్వేల్ శివాలయంలో అన్నదానం

**సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)**

సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ ప్రాచీన శివాలయంలో ఆదివారం జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచు కట్టెల భిక్షపతి, ఎంపిటిసి ఈసం యాదయ్య, శివాలయం చైర్మన్ నాగార్జున, జగన్‌రెడ్డి, బాలగోని వెంకటేశం, వీరమల్ల జంగయ్య, శ్రీను, పెంటయ్య, సత్తయ్య, నగేష్ తదితరులున్నారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోగల శివుని తొలిపాదం వద్ద ఉన్న దేవాలయంలో స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. చెర్వుగట్టు గుట్టపై స్వామి వారు వెలువక ముందు ఇక్కడే తొలిపాదం మోపినట్లు ఇతిహాసం. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన ఆలయంలో చెర్వుగట్టు దేవాలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, శ్రీకాంత్ శర్మల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేవాలయ ఇతిహాసాన్ని, కళ్యాణ ఘట్టాలను వారు కళ్ళకు కట్టినట్లుగా వివరించి భక్తులనను ఆధ్యాత్మిక వాతావరణంలో తెలియాడేలా ఆసాంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య శివపార్వతులకు పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మేడి పుష్పలత శంకర్, చిట్యాల మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కొండూరు శంకర్, ఉప సర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు వాస నగేశ్, శ్రీనివాసులు,



ఈటెల మల్లికార్జున్, పిఏసిఎస్ చైర్మన్ సార శంకర్, కుమ్మరి శంకర్, గడ్డమీది శంకర్, కల్లూరి శ్రీను, బత్తుల అనంతరెడ్డి, మధుసుధన్ రెడ్డి, కిట్టుమాదగోని రమేశ్, శేఖర్, బోయపల్లి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి 30 లక్షలు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)

మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామాభివృద్ధికి భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి 30 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆదివారం గ్రామంలోని శివాలయంలో శ్రీశ్రీశ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవాలను తిలకించడానికి ముఖ్యఅతిథిగా హాజరయిన ఆయన స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి పూర్తి సహకారాన్ని అందిస్తామని, సిసి రోడ్లు, గ్రామమంతటా సోలార్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని, తన స్వంత గ్రామమయిన వెల్లెంలతో పాటు లింగోటం తనకు రెండు కళ్ళలాంటివని, ఎవరికి ఎటువంటి అవసరమున్నా తాను అండగా ఉంటానని ఆయన అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శంకర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ



ఇంచార్జ్ దైద రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, కేతేపల్లి పిఏసిఎస్ చైర్మన్ బోళ్ళ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, వడ్డే భూపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ముద్దం విజయ్, భరత్ గౌడ్, యం.డి యుసఫ్, చెనగోని రాజశేఖర్, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి కల్యాణం కమనీయం

బీబీనగర్, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త)

బీబీనగర్ మండలం మహదేవపురం గ్రామంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం సాయంత్రం శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కల్యాణ మహోత్సవం కడు కమనీయం, రమణీయంగా వేద పండితులు శ్రీమన్నారాయణ చార్యులు, అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ఎదుర్కోళ్ళ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. సాయంత్రం శ్రీ వేణుగోపాల స్వామి గరుడ వాహన సేవల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాత్రి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, సర్పంచ దేవరకొండ వేణుగోపాల్, ఉప సర్పంచ దండె అనిత ప్రభాకర్, ధర్మకర్తల మండలి సభ్యులు ఆకుల ప్రభాకర్, దండెం వెంకటేశం, క ఠాడి వెంకట్‌రాంరెడ్డి, చౌవుల సత్తిరెడిడ, ఠాకూర్ గంగ జశ్వంత్‌సింగ్, మునిగళ్ల బాలక్రిష్ణ, మేనేజర్ రుద్ర వెంకటేశం



తదితరులున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి దంపతులు, మండల రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రాత్రి బిజెపి రాష్ట్ర నాయకులు జిట్టా బాలక్రిష్ణారెడ్డి, డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కుబడి సేవలో స్వయంగా పాల్గొన్నారు.

# బిటి రోడ్డు నిర్మాణానికి రూ.60.05 కోట్ల నిధులు మంజూరు

,,,,,ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,19ఫిబ్రవరి,(ప్రభాతవార్త):

నియోజకవర్గంలోని బిటిరోడ్డు నిర్మాణానికి రూ.60.05 కోట్ల నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో రూ.33 కోట్లు మంజూ కావడం జరిగిందని, మరోసారి గిరిజన సంక్షేమ శాఖ జివో 34 ,తేది 16.102.2023 ద్వారా దేవరకొండ నియోజకవర్గంలోని గిరిజన గ్రామాలతో పాటు వివిధ గ్రామాలకు బిటి రోడ్ల నిర్మాణానికి రూ.27.05 కోట్లు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధులద్వారా సుమారు 34.74 కిలో మీటర్ల మేర బిటి రోడ్ల నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. మారు మూల గ్రామాల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని పలుగ్రామాలలో అంతర్గత రహదారులను సిమెంట్‌రోడ్లుగా మార్చేందుకు ఇప్పటికే కోట్ల నిధులు మంజూరు చేసి కృషి చేశామన్నారు. తరాలనుండి అస్తవ్యస్తంగా ఉన్నగిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం మెరుగు



పరిచేలక్ష్యంలో భాగంగా గ్రామాలకు సంక్షేమ శాఖ నుండి నిధులు మంజూరు చేయించామని, త్వరలో బిటి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఈ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, ఎంపిపి నల్లగాసు జాన్ యాదవ్, జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పున్న వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లారెడ్డి, పొన్నబోయిన సైదులు, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టకామేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

పెద్దవూర, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త):

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం బట్టుగూడెంలో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని ఇష్టకామేశ్వరి స్వామిని దర్శించుకున్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక అభిషేకం నిర్వహించి, పూజలు చేశారు. తదుపరి సాంప్రదాయ పద్ధతుల్లో పూజారులు పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కండువాలతో సత్కరించి, ఆశీర్వచనాలు అందించారు. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మాట్లాడుతూ ఈ మహాశివరాత్రి సందర్భంగా ప్రజలకు ఉన్న ఇబ్బందులు అన్ని తొలగి, వారు సుఖసంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆపరమేశ్వరుని కోరుకోవడం జరిగింది. మహాశివరాత్రి అంటేనే చాల పవిత్రమైన రోజు, పూజా కార్యక్రమాలకు ప్రసిద్ధి, ఈ రోజు ఉపవాస దీక్షలు, జాగరణలతో శివరాత్రి పండుగను జరుపుకుంటున్నారని, అత్యంత మహిమాన్వితమైన, అనుకున్నది అనుకున్నట్లుగా కోరుకున్న కోరికలు తీర్చే పరమ పవిత్రమైన దేవాలయం బట్టుగూడెం శ్రీఇష్టకామేశ్వర స్వామి దేవాలయంఒల దర్శించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర ఎంపిపి చెన్ను అనురాధాసుందర్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రజింత్‌యాదవ్, తిరుమలగిరిసాగర్ మండల వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్‌రెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, అనుముల మండల మాజీ ఎంపిపి అల్లి పెద్దిరాజుయాదవ్, నిడమనూర్ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ అంకతి వెంకటరమణ, శ్రీ తిరుమలనాథ దేవస్థాన చైర్మన్ బుర్రి రాంరెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు నడ్డి సత్యంయాదవ్, గ్రామస్తులు, భక్తులు, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జీవితం అందరికి ఆదర్శం

..... శాసనమండలి చైర్మన్ గుత్తా,ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ,19ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం అందరికీ ఆదర్శమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సేవాలాల్ 284వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం దేవరకొండ పట్టణంలోని బంజారా భవన్‌లో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో అధికారికంగా ఏర్పాటు చేసిన సేవాలాల్ జయంతి కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజన జాతిరత్నమని, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని, వారి అడుగుజాడల్లో అంతా నడవాలని అన్నారు. అంతకుముందు పట్టణంలో సేవాలాల్ జయంతి సందర్భంగా గిరిజనులతో కలిసి కొండ ,జద్చర్ల జాతీయ రహదారిపై భారీ ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, ఎంపిపిలు నల్లగాసు జాన్ యాదవ్ ,మాధవరం సునీత జనార్ధన్‌రావు, వంగల ప్రతాప్‌రెడ్డి, జెడ్‌పిటిసిలు మాదవరం దేవేందర్‌రావు, కేతావత్ బాలు, రమావత్ పవిత్ర , రైతు బంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, కేసాని లింగారెడ్డి, రాజినేని వెంకటేశ్వర్‌రావు, పిఏసిఎస్ చైర్మన్ తుం నాయర్జునరెడ్డి, బంజారా సంఘం అధ్యక్షులు కేతావత్ లక్ష్మణ్ నాయక్, రమావత్ దస్రునాయక్, నేనావత్ రాంబాబు నాయక్, వాడిత్య దేవేందర్ నాయక్, చందర్ ,బిక్కు నాయక్, శంకర్‌నాయక్, పంత్‌లాల్ ,ధరమ్‌సింగ్, పాండు, తదిరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుడు మృతి

మైటీంక్లయిన్‌కాలనీ, (ప్రభాతవార్త)

మైటీంక్లయిన్ కాలనీలోని స్పేస్ స్కూల్‌లో గణిత శాస్త్ర ఉపాధ్యాయునిగా పని చేస్తున్న జంగా రమేష్ (45) గత కొంత కాలంగా క్యాన్సర్‌తో బాధ పడుతూ కరీంనగర్‌లోని ఒ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆదివారం మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రమేష్ మృతి పట్ల మైటీంక్లయిన్‌కాలనీకి చెందిన పలువురు ఉపాధ్యాయులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతిపై ప్రభుత్వ ఉపాధ్యాయుడు బాదె భూమయ్య మాట్లాడుతూ వృత్తి పట్ల ఎంతో అంకిత భావంతో పని చేస్తూ ఎంతో మంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దిన ఆయన లేకపోవడంతో విద్యార్థులకు తీరని లోటని అన్నారు.

# తృటిలో తప్పిన అగ్ని ప్రమాదం



**తిరుమలగిరి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ సమీపంలో భారీ అగ్ని ప్రమాదం జరగకుండా ఫైర్ సిబ్బంది వెంటనే స్పందించి మంటలు ఆర్పారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ సమీపంలో సమాధుల పక్కన ఉన్న కంపచెట్లను తొలగించి ఎండిన కంపకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో పక్కనే సూర్యపేట, జనగామ ప్రధాన రహదారికి ఇరువైపులా వేసిన పాత ఇనుప సామాను, ప్లాస్టిక్ సామాన్లకు మంటలు అంటుకోవడంతో మోత్కూరు అగ్ని మాపక సిబ్బందికి వెంటనే సమాచారం అందించడంతో హుటాహుటిన వచ్చిన అగ్నిమాపక సిబ్బంది ఉపేందర్‌రెడ్డి, జితేందర్‌కుమార్, కృష్ణ, పక్కనే ఉన్న ఇండ్లకు మంటలు వ్యాపించకుండా వేగవంతంగా మంటలు ఆర్పారు. ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పడంతో భయాందోళనలకు గురైన చుట్టుపక్కల ఇండ్లలోని వారు ఊపిరి పీల్చుకున్నారు. పక్కనే ఉన్న ప్లాస్టిక్ సామాన్లకు మంటలు అంటుకున్నట్లయితే భారీ అగ్ని ప్రమాదం జరిగేదని స్థానిక ప్రజలు తెలిపారు. ప్రధాన రహదారికి రెండు వైపులాసగం రోడ్డుపైకి పాత ఇనుప సామాన్లు వేసి విక్రయాలు జరుపుతున్నా మున్సిపాలిటీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపించారు. మంటలు అధికంగా వ్యాపించి పక్క ఇండ్లకు అంటుకున్నట్లయితే భారీ అగ్నిప్రమాదం జరిగేదని ప్రజలు తెలిపారు. ఇలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ప్రధాన రహదారిపై ఉన్న పాత ఇనుప సామాన్లను కొనుగోలును ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా మున్సిపాలిటీ అధికారులు తొలగించాలని ప్రజలు డిమాండ్ చేశారు. గతంలో ఇలాంటి ఇబ్బందులు జరిగినా మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వలన నేడు పెద్ద ప్రమాదం నుండి బయట పడిందని, ఇప్పటికైనా జిల్లా అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది పాత ఇనుప సామాన్ల దుకాణాలపై చర్యలు తీసుకోవాలని ఇక్కడి వార్డు ప్రజలు కోరుతున్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాంరెడ్డి**

**తిరుమలగిరి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

వైఎస్సార్ తెలంగాణ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి, తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్ ఏపూరి సోమన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్ట రాంరెడ్డి మాట్లాడుతూ వైఎస్.షర్మిల రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ పాదయాత్ర చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతున్నారని చెప్పారు. ప్రతి గ్రామంలో వైఎస్సార్ చేసిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల మదిలో ఉన్నాయని, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, ఫీజు రియంబర్స్‌మెంట్ అనేక కార్యక్రమాలు చేసి ప్రజలకు మేలు చేశారని చెప్పారు. వైఎస్సార్‌బిడ్డగా షర్మిళ 3,800 కిలో మీటర్లు, 200 రోజులు పాదయాత్ర చేస్తూ కెసిఆర్ ప్రభుత్వ అవినీతి అక్రమాలను బయట పెడుతుందని చెప్పారు. తట్టుకోలేని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వైఎస్.షర్మిల పాదయాత్రకు వస్తున్న ప్రజాస్పందన చూసి ఓర్వలేక అడుగు అడుగునా అడ్డంకులు కల్పిస్తున్నారన్నారు. గ్రామ కమిటీలు, మండల కమిటీలు, జిల్లా కమిటీల ద్వారా పార్టీ అభివృద్ధి కోసం అందరు కృషి చేయాలని చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించుకోవడానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఆపార్టీ అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న మాట్లాడుతూ స్థానికులకు అవకాశం కల్పించినట్లయితే ప్రజా సమస్యలపైన నిలదీసి నిగ్గదీసి సాధిస్తారని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని మాదిగ, మాల సామాజిక వర్గాలు ఆలోచించి స్థానికతను ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గట్టు రామచంద్రరావు, మహిళ విభాగం రాష్ట్ర నాయకులు కవిత, నల్లగొండ జిల్లా అధ్యక్షులు పెండెం నర్సిరెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అక్తర్, సూర్యపేట జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, 12 నియోజకవర్గాల ఇంఛార్జ్‌లు, రాష్ట్ర నాయకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శత చండీ మహాయాగం





**మేళ్ళచెరువు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

స్థానిక తిరుమల తిరుపతి కళ్యాణ మంటపంలో ఆదివారం శక్తి పంచాయతన పూర్వక శ్రీరుద్ర ఏకాదశి సహిత అశ్లేష మహాబలి శతచండీ విశ్వశాంతి మహాయాగంలో 108 మంది వేదపండితులచే యాగమంత్రోచ్చరణ కన్నుల పండువగా కొనసాగుతుంది. ఈ యాగంలో పాల్గొన్న లక్షలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు ప్రారంభించారు. తదుపరి ఎమ్మెల్యే దంపతులు యాగపూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మహాయాగంలో కొంకపాక రాధాకృష్ణమూర్తి సీతాకుమారి, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, పందిళ్లపల్లి శంకరరెడ్డి, వర్రా వెంకటరెడ్డి, బోగాల బాలవెంకటరెడ్డి, సోమిరెడ్డి సైది రెడ్డి, మారం వంశీకృష్ణతోపాటు పెద్ద సంఖ్యలో వేదపండితులు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు, కులమతాలకతీతంగా ఉత్సవాలు జరుపుకోవడం సంతోషదాయకం

**చింతలపాలెం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని గ్రామంలోని రైతులు ఆనందోత్సాహాలతో, కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా జాతరలను నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం మండలపరిధిలోని చింత్రిర్యాల గ్రామంలో శ్రీవేణుగోపాలస్వామి, శ్రీనీలకంఠేశ్వరస్వామి 31వ కళ్యాణ మహోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన వృషభరాజుల బండలాగుడు క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలకు తెలంగాణ రాష్ట్రం నిలయమన్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే ఐకమత్యంగా పండగలను జరుపుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మొర్రిమేకల లక్ష్మీతిరుపతమ్మ, జడ్పిటిసి చింతారెడ్డి చంద్రకళ, డిసిసిబి డైరెక్టర్ రంగాచారి, నక్కగూడెం ఎంపిటిసి సైదిరెడ్డి, నాయకులు ఆంజనేయులు, బస్విరెడ్డి, నర్సింహారెడ్డి, నర్సింహారావు, నజీర్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తజన సంద్రంగా మేళ్ళచెరువు పుణ్యక్షేత్రం

**- అంగరంగ వైభవంగా శివ పార్వతుల కళ్యాణ ఉత్సవం**

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవ తిరునాళ్ల జాతర కార్యక్రమాలలో భాగంగా ఆదివారం శ్రీస్వయంభు శివలింగమును దర్శించుకునేందుకు, శివపార్వతుల కళ్యాణ ఉత్సవం లో పాల్గొనేందుకు, ఎద్దుల పందేలను, ప్రభల సంబరాలను తిలకించేందుకు లక్షలాదిమంది భక్తులతో మేళ్లచెరువు పుణ్యక్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. శివపార్వతుల కళ్యాణ ఉత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఎదుర్కోళ్ల ఉత్సవం, గణపతి ఆరాధన, పుణ్యాహవచనం, పట్టు వస్త్రాల సమర్పణ, జీలకరబెల్లం, మాంగల్య ధారణ, తలంబ్రాలు, శివనామస్మరణ, హారతులు, భజన కోలాటములు, గుడిసేవలు, ప్రసాదవితరణ కార్యక్రమాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి సరస్వతి, చైర్మన్ వర్రా వెంకటరెడ్డి చంద్రకళ, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి లక్ష్మి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధా కృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భాను కిరణ్ శర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు అధికారులు, ప్రజాప్రతినిదులు, ధర్మకర్తలు,దాతలు, జాతర కమిటిల సభ్యులు, లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# ఆటోమెటిక్ స్టార్టర్ తొలగింపు

**తిరుమలగిరి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాల్టీలోని మాలీపురం గ్రామంలో వ్యవసాయ విద్యుత్ మోటార్లకు బిగించిన ఆటోమేటిక్ స్టార్టర్లను విద్యుత్ అధికారులు ఆదివారం తొలగించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు విలేకరులతో మాటాడుతూ ఆటోమెటిక్ స్టార్టర్ల వలన విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని కొందరు రైతులు నీరు అవసరం లేకున్నాఆటోమెటిక్ స్టార్టర్లను స్విచ్ వేసి వచ్చి అలాగే వదిలిపెట్టడంతో నీరు, విద్యుత్ వృధా అవుతుందని చెప్పారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గ్రామంలోని వ్యవసాయ మోటార్లకు బిగించిన ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ విస్తారి, లైన్‌మెన్ మధు, హెల్పర్ ఎల్లయ్య, బుచ్చిమల్లు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# చర్చి నిర్మాణ సమస్యను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే

**చింతలపాలెం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



మండలపరిధిలోని చింత్రియాల పునరావాసం కింద నిర్మించిన చింత్రియాల గ్రామంలో చర్చి నిర్మాణ పనులు ఆగి పోయాయని ఆ కాలనీవాసులు ఎమ్మెల్యే సైదిరెడ్డికి విన్నవించుకోవడంతో వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి చర్చి నిర్మాణానికి సంబంధించిన పర్మిషన్లు, కావలసిన నిధులను వెంటనే క్లియర్ చేసి ఆ కాలనీవాసులు చర్చి నిర్మించుకునేందుకు అధికారులు సహకరించాలని ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ సందర్భంగా చర్చి కమిటి సభ్యులు, మహిళలు ఎమ్మెల్యేను శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సొంతఖర్చులతో బోరువేయించిన ఎంపి కోమటిరెడ్డి

**కట్టంగూర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

మండలకేంద్రమైన కట్టంగూర్‌లో శ్రీశివాంజనేయస్వామి ఆలయంలో మంచినీటి వసతికి ఇబ్బందిగా ఉండటంతో ఆలయ కమిటీ వారు భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించి తన సొంత ఖర్చులతో బోరు వేయించారు. వివరాల్లోకి వెళితే శనివారం కట్టంగూరులోని శివాలయంలో జరిగిన శ్రీఉమానాగలింగేశ్వరస్వామి ఆలయంలో జరిగే కళ్యాణోత్సవానికి విచ్చేసిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఆలయంలో మంచినీటి ఇబ్బందిని గురించి వివరించారు. తక్షణమే స్పందించిన ఎంపి బోరువెల్‌ను పిలిపించి బోరును వేయించారు. దీంతో ఆలయ కమిటీవారు, భక్తులు హర్షం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్, మండలపార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్ దంపతులు, జిల్లా కార్యదర్శి మాద లింగస్వామిగౌడ్, ఎంపిటిసి వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, రెడ్డిపల్లి వీరస్వామి, భద్రయ్య, పందెనపల్లి సర్పంచ్ గద్దపాటి రాములు, దిలీప్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సాయి, చిలమల సైదులు, వార్డుసభ్యులు ఏనుగు సైదులు, కావుగంటి గోపి, చెరుకు రామన్న, పొడిచేటి



శ్రీకాంత్, ఊట్కూరి శ్రీను, చింతల కొండల్‌రెడ్డి, గౌరు నర్సింహ, కిరణ్, ఆనంద్, ఎల్లయ్య, వెంకట్‌రెడ్డి, చెరుకు సైదులు, రాఘవరెడ్డి , యాట సుధాకర్‌రెడ్డి, సురేందర్, వెంకట్ నర్సు, వెంకట్ నారాయణ, ఎరుకల లక్ష్మీనారాయణ, అమరోజు నర్సింహ, భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మైనార్టీ కమిటీ నూతన కార్యవర్గం

**డిండి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

డిండి మండల ముస్లిం మైనార్టీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి నూతన కమిటీని డిండి ముస్లిం మైనార్టీలు, గౌరవాధ్యక్షులు పీర్ మహమ్మద్ సాబ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ రషీద్, ఉపాధ్యక్షులుగా షేక్ అన్వర్, మహమ్మద్ అబ్దుల్లా, కార్యదర్శిగా మొహమ్మద్ షబ్బీర్, సహాయకార్యదర్శిగా మొహమ్మద్ సోహెల్, ప్రచార కార్యదర్శిగా మహమ్మద్ మోయిన్, కోశాధికారిగా మహమ్మద్ అబ్దుల్ జవ్వాద్, ముఖ్య సలహాదారులుగా కలీం, మొహమ్మద్ నిరంజన్, మొహమ్మద్ సిరాజ్, మొహమ్మద్ నసీర్, మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం, సలహాదారులుగా మహమ్మద్ సద్దాం, మహమ్మద్ జాంగీర్, మొహమ్మద్ మెహరాజ్, మొహమ్మద్ అవేజ్, మొహమ్మద్ చాంద్ పాషా, షేక్ చాంద్ పాషాలను ముస్లిం మైనార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముస్లిం మైనార్టీ నూతన కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ రషీద్ మాట్లాడుతూ భవిష్యత్తులో డిండి ముస్లిం మైనార్టీని అభివృద్ధిపథంలో నడిపిస్తామని తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన



ముస్లిం మైనారిటీ లకు, గౌరవ అధ్యక్షులు మొహమ్మద్ పీర్ మహమ్మద్‌గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# కోర్టులో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

కోర్టులో మౌలిక వసతుల ఏర్పాటు, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలాంటి సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, సూర్యాపేట జిల్లా పోర్ట్‌పోలియో జడ్జి డాక్టర్ రాధారాణి హామీ ఇచ్చారు. ఆదివారం ఆమె స్థానిక కోర్టును పరిశీలించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల హుజూర్‌నగర్‌కు మంజూరు అయిన జిల్లా అదనపు న్యాయస్థానాన్ని ప్రారంభించడానికి స్థానిక బార్ అసోసియేషన్, స్థానిక న్యాయమూర్తులు చేసిన ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని ఆమె కొనియాడారు. హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తికి ఈ విషయాన్ని నివేదించి నూతన కోర్టు ప్రారంభోత్సవ తేదిని



త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి కోర్టులో నెలకొని ఉన్న పలు సమస్యలను హైకోర్టు న్యాయమూర్తి దృష్టి కి తీసుకువచ్చారు. మేళ్లచెరువు, చింతలపాలెం మండలాలు భౌతికంగా హుజూర్‌నగర్‌కు దగ్గరగా ఉంటాయని, అలాగే కోదాడకు చాలా దూరంగా ఉంటాయని అక్కడి కక్షిదారులు హుజూర్‌నగర్‌కు కాకుండా కోదాడ కోర్టుకు వెళ్లాలంటే అనేక వ్యయప్రయాసలకు గురికావలసి వస్తుందని, కాబట్టి మేళ్లచెరువు, చింతలపాలెం మండలాలను హుజూర్‌నగర్ కోర్టు పరిధిలోనే ఉంచాలని ఆయన హైకోర్టు న్యాయమూర్తికి వివరించారు. మేళ్లచెరువు, చింతలపాలెంమండలాలను హుజూర్‌నగర్ కోర్టుకు కేటాయిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో గెజిట్ విడుదల చేసిన విషయాన్ని ఆయన న్యాయమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. చింతలపాలెం, మేళ్లచెరువు మండలాలపరిధిని మార్చే విషయంలో, నూతన కోర్టు ఏర్పాటు విషయంలో బార్ అసోసియేషన్ హుజూర్‌నగర్, కోదాడ బార్ అసోసియేషన్‌లు ఒకరిపై ఒకరు ఆరోపణ, ప్రత్యారోపణలు చేసుకోవడం హైకోర్టుకు ఇబ్బందికంగా ఉందని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. రెండు బార్ అసోసియేషన్లు కూడా సమన్వయంతో పని చేయాలని కోరారు. న్యాయస్థానానికి చేరుకున్న న్యాయమూర్తికి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘనస్వాగతం పలికి శాలువా, పూలమాలలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం స్థానిక సబ్‌జైల్‌నుసందర్శించి ఖైదీలతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రసాద్, సీనియర్ సివిల్ జడ్జి జిట్ట శ్యామ్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాముల రాంరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నారపురాజు శ్రీనివాసరావు, అంబటి శ్రీని, నట్టె సత్యనారాయణ, కుక్కడపు బాలకృష్ణ, మీసాల అంజయ్య, యాదగిరి, ప్రవీణ్, రమణారెడ్డి, కృష్ణయ్య, రవికుమార్, రేణుకాదేవి, రమాదేవి, ప్రదీప్తి, దీపిక, డిఎస్‌పి వెంకటేశ్వరరెడ్డి, సిఐ రామలింగారెడ్డి, ఎస్ఐ వెంకటరెడ్డి, ఆర్డీవో వెంకారెడ్డి, ఏజీపి ఉప్పల గోపాలకృష్ణమూర్తి, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చకిలం శ్రీనివాసరావు ఆశయసాధన కోసం కృషి చేయాలి

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

మాజీ ఎమ్మెల్యే, ఎంపి చకిలం శ్రీనివాసరావు శతజయంతి సందర్భంగా డాక్టర్ సిహెచ్. ఫణికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం చకిలం శ్రీనివాసరావు నివాసంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చకిలం అనిల్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చకిలం శ్రీనివాసరావు ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్న కోరిక చకిలం శ్రీనివాసరావుకు ఉండేదని అందుకు అనుగుణంగానే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 20న పట్టణంలోని రామగిరి సెంటర్‌లో నిర్వహించనున్న చకిలం శ్రీనివాసరావు శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. సుమారు 500 మందికి ఉచిత వైద్య శిబిరంతో పాటు బీపీ, షుగర్, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరంశెట్టి రమేష్, అక్కినేపల్లి నర్సింహారావు, సయ్యద్, ఫిరోజ్, పల్లె రంజిత్‌కుమార్, కొండల్‌రావు, వట్టికోటి భిక్షం, యాదగిరిరావు, సిహెచ్ చైతన్యకుమార్, ఎస్‌కె లతీఫ్, ఇందిరా, రవి, చకిలం అనిల్‌కుమార్, సోషల్ మీడియా ఇంచార్జి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చండూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

స్థానిక నేతాజీ పాఠశాలలో 1996-97 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు దేశ విదేశాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో స్థిరపడిన వారు ఆదివారం స్థానిక భారతీచంద్ర గార్డెన్స్ ఆవరణలో ఒకే చోట కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆనాటి మరపురాని మధురమైన సంఘటనలు, చిలిపి చేష్టలను గుర్తుకు తెచ్చుకుని ఆద్యంతం ఉల్లాసంగా సంతోషంగా గడిపారు. ఆనాడు బోధించిన గురువులను ఘనంగా సన్మానించారు. దాదాపు 25 ఏళ్ల తరువాత ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకుని అదే చదువులమ్మ ఒడిలో నేడు నేడు గుర్తుకొస్తున్నాయి అంటూ ఆనందభాష్పాలతో వారి గత అనుభవాలను నెమరువేసుకున్నారు. నాటి గురువులు వెంకట్‌రెడ్డి, వెంకట్రావ్, రాములు, నర్సింహ, యాదగిరిరెడ్డి, లక్ష్మణ్, యాదయ్య, యాదశ్రీ మాస్టర్లకు మెమొంటోలు అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని సరదాగా గడిపారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇడికోజు శ్రీనివాసాచారి, కేసాని శ్రీధర్‌రెడ్డి, సంగెపు శ్యామ్, కడారి రమేష్, నజీర్, రాంబాబు, పాంపాటి శ్రీనివాస్, గట్టు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ నుండి కోదాడ వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న హెచ్‌పి పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న రోడ్డుకుఇరువైపులా స్పీడ్ బ్రేకర్స్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు గాజనబోయినసైదులుయాదవ్, ఎస్.కె.హసన్‌మియాలు అన్నారు. ఆదివారం బంక్ యాజమాన్యానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ కోసం వచ్చే వినియోగదారులు రహదారి దాటే క్రమంలో అప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రెండు రోజుల క్రితం ప్రముఖ వ్యాపారవేత్త లారీ ప్రమాదంలో మరణించిన సంగతి అందరికీ విదితమే... కనీస స్థాయిలో ప్రమాదాలు నివారించడానికి రోడ్డుకు ఇరువైపులా స్పీడ్ బ్రేకర్స్ నిర్మించాలని, బంక్ కోసమే డైవర్షన్ ఉంది కాబట్టి యాజమాన్యం బాధ్యతగా భావించి త్వరగా స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గునగంటి నాగరాజు, బ్రహ్మం, కొత్తపల్లి శ్రీను, గుండా సత్యనారాయణ, నరేష్, పవన్, అల్లావుద్దీన్, క్రాంతి పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ: ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 19:**

బీఆర్ఎస్ సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. అదివారం అనుముల మండలం పంగవానికుంట గ్రామానికి చెందిన సురభి శ్రీను, జింకల నగేస్‌లు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో వీరికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో ప్రమాదభీమా కింద చెరొక 2 లక్షల రూపాయల చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీలో పని చేసే ప్రతికార్యకర్త కుటుంబానికి అండగా ఉండేందుకు ఈభీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. పార్టీ సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తు చనిపోయిన ప్రతి కుటుంబానికి పార్టీ పక్షాన 2 లక్షల రూపాయల ప్రమాద భీమా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు, కూరాకుల వెంకటేశ్వర్లు, ఎన్నమల్ల సత్యం, ఉర్లగొండ



వెంకటయ్య, చెరుపల్లి ముత్యాలు, సురభి రాంబాబు, శ్రీనివాస్‌రెడ్డి, పంగా లక్ష్మణ్, వెంకట్‌నారాయణరెడ్డి, గార్లపాటి ఎల్లయ్య, నరేస్, ఊర అచల్, రమేష్, నీలం అంజి, బచ్చు రాములు, వెంకటేశ్వర్లు, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలి

**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 19:**

ఈనెల 22వ తేదీన హాలియాలో నిర్వహించే శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని విజయవంతం చేయాలని అల్ ఇండియా బంజారా సేవా సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు కేతావత్ బిక్షనాయక్ పిలుపునిచ్చారు. అదివారం హాలియాలోని అర్అండ్‌బి అతిధి గృహంలో సేవాల్ జయంతి కరపత్రాలను అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 21వ తేదీన హాలియాలో బంజార భవన్‌కు ప్రభుత్వం ఇచ్చిన రెండు ఎకరాల భూమిలో సేవాలాల్ మహారాజ్ జయంతిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జయంతి కార్యక్రమానికి బంజారా ముద్దుబిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బాణావత్ సక్రునాయక్, కుర్ర శంకర్‌నాయక్, బాలజీనాయక్, మేరావత్ మునినాయక్, రమావత్ సర్దార్‌నాయక్, రమావత్ నరేష్‌నాయక్, సపావట్ పాండునాయక్, బాలునాయక్, మోతీలాల్, రమావత్ మల్లీఖార్జున్,



ప్రసాద్‌నాయక్, మంగ్తానాయక్, కిషన్‌నాయక్, చందర్‌నాయక్, వెంకటేశ్వర్లునాయక్, అశోక్‌నాయక్, జవహర్, దత్తునాయక్, ప్రదీప్, ముని, రమేష్, బద్దునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్వశక్తితో మరాట సామ్రాజాన్ని స్థాపించిన మహనీయుడు శివాజీ:

## ఎమ్మెల్యే భగత్, కుందూరు జైవీర్‌రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 19:**

స్వశక్తితో మరా సామ్రాజాన్ని స్థాపించిన మహనీయుడు చత్రపతి శివాజీ అని ఎమ్మెల్యే నోముల భగత్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. అదివారం చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మొగుళల నుంచి హిందూ మతాన్ని రక్షించిన వ్యక్తి సర్వ మతాలను సమ ప్రాధాన్యత ఇచ్చిన వ్యక్తి శివాజీ అని వారి సేవలను కొనియాడారు. ముస్లీంల దురాక్రమణ దారులను శివాజీ వ్యతిరేకించినా తన రాజ్యాంలో లౌకిక వాదాన్ని పాటించరన్నారు. తిరుగులేని యుద్ధ వ్యూహాలను అనుసరించడమే





శివాజీ అసమాన ప్రతిభకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, ఫ్లోర్ లీడర్లు వర్ర వెంకట్‌రెడ్డి, చింతల చంద్రారెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, అర్యక్షత్రియ నాయకులు ముజ్జా శ్రీహరి, శివరామయ్య, రామకృష్ణ, పెదమాలకొండయ్య, ముస్తాన్‌రావు, మురళి, లక్ష్మణ్‌రావు, చిననారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, అజయ్, వెంపటి శ్రీనివాస్, అంజనేయులు, కోట నాగిరెడ్డి, గడ్డం రమణయ్య, నకిరేకంటి సైదులు, సుధాకర్, వర్కాల మల్లారెడ్డి, నామని సుధాకర్, సాజిద్, గోవర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్, అనంద్, నరేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి తారకరత్నకు నివాళులు

**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 19:**

నందమూరి తారకరత్న మృతి పట్ల అనుముల మండల టీడీపీ నాయకులు అదివారం హాలియా మున్సిపాలిటీలో ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా టీడీపీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మువ్వా అరుణ్‌కుమార్ తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ తారకరత్న మృతి నందమూరి, నారా కుటుంబ సభ్యులకు, తెలుగుదేశం పార్టీకి తీరని లోటన్నారు. కార్యక్రమంలో అయా మండల పార్టీ అధ్యక్షులు ఉడుతూరి నర్సింహారెడ్డి, సైదయ్య, మందా తిరుపతి, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు దుబ్బ రాంబాబు, కన్నె రమణారెడ్డి, వేముల రామస్వామి, ముజ్జ రవి, దాసరి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారిని ఎస్సీ కాలనీ తీసుకురావాలని వాగ్వివాదం హాలియా,

**ప్రభాతవార్త. ఫిబ్రవరి 19:**

అనుముల మండలం పేరూరు గ్రామంలోని శ్రీ స్వయంభూ సోమేశ్వరస్వామి కళ్యాణమహోత్సవం అదివారం ఘనంగా నిర్వహించారు. కళ్యాణమహోత్సవం అనంతరం స్వామివారిని గ్రామ పురవీధుల్లో ఊరేగింపు చేసే అనవాయితీ ఉంది. అయితే ఊరేగింపు సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన వారు మాకాలనీకి స్వామివారిని తీసుకురావాలని నిర్వహాకులతో వాగ్వివాదానికి దిగారు. గతంలో పలుమార్లు ఇదే విషయంపై ఈవోకు ఫిర్యాదు చేశామని అయినా పట్టించుకోవడం లేదని గొడవకు దిగగా వెంటనే అలయ చైర్మన్ రామలింగయ్య స్వామివారిని ఎస్సీ కాలనీ వీధులోకి పంపించి వివాదానికి తెరదించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**కనగల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీ బండి రామలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నర్సింగ్ లక్ష్మయ్యగౌడ్ ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మయ్యగౌడ్, కార్యదర్శి నీలకంఠం శేఖర్, కోశాధికారి వెంకటరెడ్డి, సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజి జయంతి వేడుకలు

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

ఛత్రపతి శివాజి మహరాజ్ 393వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం పట్టణంలోని శివాజినగర్ సరి ్కల్‌లో బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ శివాజి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మాట్లాడుతూ ఛత్రపతి శివాజి చరిత్ర నేటి యువతకు ఆదర్శమన్నారు. కేవలం క్షత్రియులే రాజ్యపాలకులుగా పరిగణించే రోజుల్లో శూద్ర వర్ణానికి చెందిన శివాజి మొఘలులపై పలు యుద్ధాలలో గెలవడమే కాకుండా పీష్వాల కుట్రలను చేధించి స్వరాజ్య స్థాపన చేసి కుల, మత, వర్గ విభేదాలు లేకుండా పాలన సాగించడం గొప్ప విశేషమన్నారు. నేటి మత ఛాందసవాదులు ఆయనను మతానికి అంటగట్టి ఓటు బ్యాంకు కోసం వాడుకుంటున్నారని విమర్శించారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, బిజెపి పట్టణ అధ్యక్షుడు మొరిశెట్టి నాగేశ్వరరావు, బొజ్జ నాగరాజు, రావిరాల వెంకట్, గుర్రం వెంకన్న, చర్లపల్లి గణేష్, ఆవుల మధు, గాలి శ్రీనివాస్, ఏమిరెడ్డి శ్రీనివాస్, అక్కెనపల్లి బలరాం, సముద్రాల వెంకట్ పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం

**చండూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని అర్హులైన పేదల ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నేర్మట గ్రామానికి చెందిన ఈరటి దీక్షిత్ గత కొద్ది రోజులుగా బ్రెయిన్ సంబంధిత వ్యాధితో భాదపడుతుండడంతో ఆదివారం రూ. 1.50 లక్షల సీఎం సహాయనిధి చెక్కును ఆదివారం ఆయన తన నివాసంలో భాదితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ సీఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కొరకు నిరంతరం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు అయోధ్య యాదవ్, మేకల వెంకటేష్‌యాదవ్, ఈరటి రాము, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత జాతీయ భావాలు పెంపొందించుకోవాలి

**మిర్యాలగూడ అర్బన్,ఫిబ్రవరి 19**

యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ సూ ్ఫరి ్తని అలవరు ్చకోవాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార ్గవ్, ఎన్‌బిఆర్‌ఫౌండేషన చైర్మన్ నల ్లమోతు సిదా ్ధర ్థలు అన్నారు. అదివారం శివాజీ మహారాజ్ జయంతి పురస ్కరించుకొని హిందూ వాహిణి అధ ్వర్యంలో పట ్టణంలో భారీ ర్యాలీ నిర ్వహించి నివాళులరి ్పంచారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ జాతీయ భావాలు దేశభకి ్త పెంపొందించుకోవాలన్నారు. ఎమ్మెల్యే సహకారంతో పట ్టణంలో శివాజీ విగ్రహం ఏరా ్పటు కృషి చేసా ్తనన్నారు. ఈ కార్యక్రమంలో బంటు జనార ్ధన్, వెంకట్‌రెడి ్డ, పురుషోత ్తంరెడి ్డ, పెద ్దబోయిన రామకృష ్ణ, వెంకటరమణ, మదన్‌మోహన్, రతన్‌సింగ్‌నాయక్, కరుణాకర్, మహేష్, రాజేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసానికి పాల్పడిన నిందితుడు అరెస్ట్

### -మిర్యాలగూడ టూటౌన్ సిఐ నిగిడాల సురేష్

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు దండుకున్న చీటింగ్ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు మిర్యాలగూడ టూటౌన్ సిఐ నిగిడాల సురేష్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాలు పరిశీలిస్తే.. భద్రాది కొత్తగూడెం జిల్లా జూలూరుపాడ్‌కు చెందిన భూక్యా మంగులాల్ నిరుద్యోగి తాను రైల్వే ఉద్యోగినని చాలా మందికి ప్రభుత్వ ఉద్యోగాలిప్పించినట్లు నమ్మబలికి పట్టణంలోని ప్రకాష్‌నగర్‌కు చెందిన లీల వద్ద రూ.24లక్షలు, అనిత వద్ద రూ.8లక్షలు నగదు తీసుకున్నట్లు పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు డిఎస్‌పి వెంకటగిరి ఆధ్వర్యంలో విచారణ చేసి ఈనెల 18న మిర్యాలగూడ బస్టాండ్‌లో నిందితుని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతనిపై పలు స్టేషన్‌లో చీటింగ్ కేసులు నమోదైనట్లు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



త్రిపురారం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండలకేంద్రానికి చెందిన పడిశెల నాగయ్య కుటుంబానికి స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి రూ.5వేల ఆర్థిక సహాయంతో పాటు 25కిలో బియ్యాన్ని అందజేశారు. అదే విధంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబానికి చెందిన బాధితుడు తన ఇళ్లు విద్యుత్‌షాక్ గురై కాలిపోవడంతో రోడ్డున పడాల్సిన పరిస్థితి నెలకొందని, ఆ కుటుంబానికి మానవతాదృక్పథంతో తన సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి , అల్లంపల్లి జానయ్య, బిఆర్ఎస్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు జంగిలి శ్రీనివాస్‌యాదవ్, అనుముల వెంకట్‌రెడ్డి , యువజన కాంగ్రెస్ నాయకులు చిలుముల శ్రీను, పడిశెల చంద్రకళ, శేఖర్, సోమయ్య, హరిప్రసాద్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తుల పంపిణీ

త్రిపురారం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



మండలకేంద్రంలోని లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలో పాల్గొనే క్రీడాకారులు స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి క్రీడా దుస్తులను అందజేశారు. అయన వెంట జంగిలి శ్రీనివాస్, కొండల్, సోమయ్య, శివలున్నారు.

## మృతుని కుటుంబానికి పలువురు ఆర్థిక సహాయం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామానికి చెందిన కోట సంపత్ కుమార్ రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి కుటుంబానికి కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి జ్ఞాపకార్థం వారి కుమారులు ఎరుక్ల శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్, వెంకటేష్ గౌడ్ రూ.10వేలు, గొప్ప లింగారెడ్డి రూ.5వేలు, పాల శివ, మిత్రుల రూ.5వేలు, గొప్ప విజయసాంహారెడ్డి రూ.3వేలు, దేవరుప్పుల మల్లేష్ రూ.3వేలు, అరె ఉపేందర్ రూ.2,500, మాధవరం విష్ణు 50 కిలోల బియాన్ని ఆదివారం అందజేశారు. గ్రామంలో గల శివాలయం వద్ద యువకులకు భవిషత్తు, ప్రమాదలపై అవగాహనా కార్యక్రమని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరుకల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కోట సంపత్ చనిపోవడం వారి తల్లితండ్రులకు తీరని లోటు అని, యువకులు అయినా పెద్దవారు అయానా ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువకులు చెడు వ్యాసనాల వైపు వెళ్లకుండా మంచి లక్షన్ని ఎంచుకుని సరైన మార్గం నడవాలని, కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించి తల్లితండ్రులతో చేదోడు వాదోడు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు గొప్ప చంద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ధ్యానబోయిన మల్లేష్, దేవరుప్పల బాలయ్య, ధ్యానబోయిన వెంకటేష్, దేవరుప్పుల మల్లేష్, కృష్ణ, సందీప్, కర్ణాకర్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే కాలంలో రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరడం ఖాయం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ వల్లకాటి వెంకటేశం అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజా గోస బిజెపి భరోసా



కార్నర్ మీటింగ్ ముఖ్య అతిథిగా విచ్చేసిన వక్త కొలను చంద్రశేఖర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.. అర్హులైన నిరుపేద రైతులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని చెప్పి మోసం చేసిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. రాబోయే కాలంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే నిరుపేదలకు విద్యా వైద్యం ఫ్రీగా బిజెపి ప్రభుత్వం ఇస్తుందని, గ్రామాలలో ప్రజలు బిజెపి కోరుకుంటున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సబ్యులు ఆకుల సైదులు గొర్ల రామచంద్రం శేఖర్ యాదవ్, శత్రు నాయక్, సర్పంచ్ జక్కుల శ్రీవాణి, వెంకటేష్, శ్రీనివాస్ నాయక్, బూత్ అధ్యక్షులు ఎశబోయిన నా4గరాజు, బరిగే రాము, పోలబోయిన మహేష్, వంకుడోత్ సాయి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మేకల పాండు యాదవ్, కానుగంటి భాస్కర్, ర్యాకల రమేష్, చాంద్‌పాషా, మహేందర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

మోత్కూరు, ప్రభాతవార్త :



మోఎత్కూరు శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ యూత్ అధ్యక్షుడు బిల్లపాటి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ .. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని, దేశం కోసం ధర్మం కోసం, హిందూ సమాజం కోసం ఛత్రపతి తన ప్రాణాలను అర్పించాడని అన్నారు. అలాగే ఛత్రపతి శివాజీ జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంబోజు మహేందర్, సకినాల వివేక్, పిట్టల సంపత్, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేణు, దోర్నాల హరీష్, నవీన్, గణేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి ర్యాలీలో పాల్గొన్న బీర్ల ఐలయ్య శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని తుర్కపల్లి మండల కేంద్రంలో డొంకేన రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం తుర్కపల్లి యువకులు శివాజీ ప్రతిమతో తుర్కపల్లి రామాలయం నండిడి చౌరస్తా వరకు ఊరేగింపుగా వచాచరు. ఈ కార్యక్రమాన్ని ఆలేరు మాజీ మార్కెట కమీటీ చైరమన్ పడాల శ్రీనివాస్, జెండా ఊపి ప్రారంభించగా, ఈ కార్యక్రమంలో విహెచ్ మండల అధ్యక్షులు ఇమ్మడి సంతోష్, ఆకుల వెంకటేష్, బోరెడ్డి పురుషోత్తంరెడ్డి, బోయిన క్రాంతి, కూరేళ్ల వినోద్ చారి, తిప్పారం నగేష్, కూరేళ్ల సందీప్‌చారి, బొమ్మెర్ల శ్రీనివాస్, మణికంఠ, గణేష్, సాయి, నిఖిల గౌడ్, చంద్రకాంత్, శివకాంత్, తలారీ సాయి, ఆకుల భాను, దుర్గ ప్రసాద్, వంశీ, ఆకుల సాయి, సుంకరి శశిధర్, ఉప్పల భాను, వంశీ, ఎలగల భాను, ఎడవల్లి అనిల్, డిజె గౌడ్, తుర్కపల్లి యవకలు తదితరులు పాల్గొన్నారు.

## మొగిళిపాకలో మల్లికార్జున స్వామి దేవాలయానికి 2లక్షలు విరాళం అందించిన మత్స్యగిరి చైర్మన్

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని మొగిళిపాక గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్చించ తలపెట్టిన మలికార్జున స్వామి దేవాలయ నిర్మాణానికి స్థానిక బిఆర్ఎస్ నాయకుడు మత్స్యగిరి గుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి రూ.2లక్షల విరాలాన్ని ఆదివారం నిర్వహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముద్దసాని శశికళారెడ్డి ఉపసర్పంచ్ నర్సింహ, మాజీ సర్పంచ్ శంకరయ్య, యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భవానీ శంకరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని రెడ్లరేపాక గ్రామంలోని భవానీ శంకరస్వామిని ఆదివారం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాశివరాత్రి సందర్భంగా ప్రతిమోట నిర్వహించే వార్షిక బ్రమ్మోత్సవాలను ఎలాంటి అపశ్రుతులు జరగకుండా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి జరిగే అగ్గిగుండాల ఘట్టాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రేపాక రెడ్డి, రేపాక ప్రదీప్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, ఎంపీటీసీ నోముల మల్లేశం, ఆలయ దర్శకర్తల మండలి సభ్యులు, గ్రామసుతలు తదితరులు పాల్గొన్నారు.

# చావ ఫౌండేషన్ రోటరి క్లబ్

## -ఉచిత వైద్య శిబిరం

వలిగొండ ప్రభాతవార్త:

చావ ఫౌండేషన్ రోటరిక్లబ్ భువనగిరి ఆధ్వర్యంలో మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడుతూ.. గ్రామప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోని వ్యాధుల నుండి కాపాడుకోవాలని సూచించారు. ఎక్కడికో వెళ్లి చూపించుకోవడం కంటే మన గ్రామంలోనే ఉచితంగా వైద్యం అందుతుంటే ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అందుకు చావ ఫౌండేషన్ వ్యవస్థాప అధ్యక్షులు డాక్టర్ రాజ్‌కుమార్ అభినందించారు. ఈ ఉచిత శిబిరం 93వది కావడం విశేషం. ఇలాంటి మందులు అందించాలని అందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్థానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోమిరేల్లి సరిత, ఎంపీటీసీ నొముల మల్లెశం, డాక్టర్ అశ్లేష,




ఉపసర్పంచ్ కొనలరి శ్రీశైలం, వార్డు సభ్యులు, బిఆర్ మండల, పట్టణపార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎమ్మె లింగస్వామి, శ్రీనివాస్, వలిగొండ ఎంపీటీసీ పలుసం రమేష్, రోటరి క్లబ్ అధ్యక్షులు బండారి శ్రీనివాసరావు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నిధులపై ప్రీజింగ్‌ను తొలగించాలి -సీపీయం

మోత్కూరు, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ నిధులపై విధించిన ఫ్రీజింగ్‌ను తొలగించి, గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని, సీపీయం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ నిధులపై ప్రీఝింగ్ విధించడంతో ప్రతి రోజూ రాత్రింబగళ్ళు వెట్టి చాకిరీ చేస్తూ అరకొర వేతనాలతో జీవనం సాగిస్తున్న, గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్‌లుగా నిరుపేదలే ఎక్కువగా పనిచేస్తున్నారని, వీరికి గత రెండు, మూడు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితి మాత్రం కుండలో బవ్వ కుండలోనే ఉండాలని, పిల్లవాడు మాత్రం దుడ్డుగా ఉండాలి అనే సామెతలా ఉందని, ట్రెజరీ కార్యాలయాలకు పంపిస్తున్న ట్రెజరీ కార్యాలయం అధికారులు మాత్రం నిధుల విడుదలపై ప్రభుత్వం ప్రీజింగ్ విధించిందని, తాము చెక్కులు విత్ డ్రాకు అనుమతి ఇవ్వబోమని చెప్పడంతో నెలలు గడిచిన కార్మికులకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేవారు. వెంటనే ప్రభుత్వం గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ కార్మికులకు వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, సైదులు, పాల్గొన్నారు.

# అవినీతి రహిత పాలనకు కోసం బిజేపీకి మద్దతు ఇవ్వండి

## -బిజేపీ ర్రాష కార్యవర్గ సభ్యులు కడగంచి రమేష్

మోత్కూరు, ప్రభాతవార్త :

రాబోయే రోజుల్లో నీతివంతులైన పాలన అవినీతి పాలనకు చరమగీతం పాడే బిజేపీకి అన్ని వర్గాల ప్రజల మద్దతు ఇవ్వాలని, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కడగంచి రమేష్ ప్రజలను కోరారు. ప్రజా గోష బిజేపీ భరోసా శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్‌ను దాచారం, పొడిచేడు, పాలడుగు గ్రామాలలో జరిగిన కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తునన్న నిదులతో అన్ని గ్రామాలలో అభివృద్ధి కార్యాక్రమాలు జరుగుతున్నా కూడా కేంద్ర ప్రభుత్వంని విమర్శించడమే పనిగా పెట్టుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పుడు విధానాలు అవలంభిస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డులు స్మశాన కేంద్రాలు, నర్సరీ రైతు కేంద్రాలు ప్రజలకు టీకాలు ఇచ్చిన ఘనత ప్రధానికే చెందుతుందని అన్నారు. లిక్కర్ కేసులో అవినీతికి పాల్పడిన టిఆర్ఎస్ నాయకులంతా జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రాల ఇంచార్జ్‌లు జనకల మల్లయ్య, ధీటి సందీప్, గుంటి సతీష్, గుదే మధుసూదన్, రాధారపు మల్లేశం, నారాబోయిన కొండల్, జిల్లా నాయకులు, మండల ఇంచార్జ్ గౌరు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బయ్యని చంద్రశేఖర్, కొణతం నాగార్జునరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ కాప రవి, కూరాకుల వెంకన్న, జిల్లా నాయకులు సాయిబాబా, ఆజీ ఎంపీపీ సంధ్యారాణి, మోత్కూరు పట్టణ అధ్యక్షుడు బయ్యాని రాజు, దయాకర్‌రెడ్డి, నర్సిరెడ్డి, నోమలు వెంకన్న, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ మహేష్, బూత్ అధ్యక్షులు లల్లబాల నరసయ్య, సైదులు, సుర సుద్దారపు వెంకన్న, రాముయాదవ్, అమీర్‌బాషా, గణేష్, శ్రీను, మహేష్, సుదా, హరీష్, హరికృష్ణ, మనోహర్, జింనుకల శ్రీను, ఒర్సు రవి, ఐలయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# నువ్వులతో చేసిన శివలింగానికి ఉద్ఘాటన



మోత్కూరు, ప్రభాతవార్త :

సందర్భంగా శ్రీరామలింగేశ్వర స్వామి వారి దేవాయలంలో ప్రతిష్టించిన నల్ల నువ్వుల శివలింగాన్ని శాస్త్రయుక్తంగా పూజలు నిర్వహించి ఉద్ఘాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండగోని రామచంద్రూగౌడ్, కమిటీ సభ్యులు దేవినేని అరవింద్‌రాయుడు, కోలా శ్రీను, ఉయ్యాల అంజయ్య, మొరిగాల రాజయ్య, కోమటి మత్స్యగిరి, కోమటి జనార్ధన్, పట్టూరి అంజయ్య, పట్టూరి శివ, తోట్ల యాదగిరి, గణేష్, భక్తులు, నామాల నర్సింహారావు, గంట శ్రీనివాస్‌రెడ్డి, చేగోని సత్యంగౌడ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురోహితులు పారునంది లక్ష్మణమూర్తి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# రాజాపేటలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలో ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఛత్రపతి శివాజీ సేన యూత్ సభ్యుల ఆధ్వర్యంలో 394వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,

# జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట గ్రామంలోని అంబద్కేర్ నగర్‌లో ఆదివారం మరణించిన మాల్యాల బాలయ్య కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ తరపున రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చింతల కోటయ్య, సంగం మధు, ఎర్రగోకుల వినోద్, కోయ మధు, ఎర్ర చిన్న, గద్ద లక్ష్మన్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:

భారతమాత ముద్దుబిడ్డ, ధైర్యానికి, ధీరత్వానికి ప్రతీక, దేశభక్తికి, దైవభక్తికి మారుపేరు అని కొనియాడుతూ ఆదివారం ఛత్రిపతి మహరాజ్ జయంతి ఉత్సవాలు రాజాపేట పట్టణంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగోకుల జశ్వంత్, కుమ్మరి లక్ష్మణ్, కాకళ్ల ఉపేందర్, గవ్వల సిద్దేశ్వర్, ఎర్రగోకుల వినోద్, మాయకోటి రాజు, సంగెం వేణు, మార్క శివ, ఎర్ర గోకుల రాజు, గౌటే భరత్‌కుమార్, గద్దె సందీప్, ఎండి.హైమద్, గడ్డం కృష్ణ, అడెపు గణేష్, ఎండి.బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణంకు విరాళం అందజేత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని మంగళపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న శ్రీ వెంకటేశ్వర ఆలయ నిర్మాణంకు మంగళపల్లి గ్రామానికి చెందిన కీ.శే. వెల్మ వెంకటరెడ్డి జ్ఞాపకర్థం సతీమణి వజ్రవ్వ కుమారులు మన్మోహన్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి 3 లక్షల రూపాయల విరాళాన్ని గ్రామస్తులకు అందజేశారు. ఆలయ నిర్మాణంకు విరాళం అందజేసిన వజ్రవ్వ కుటుంబ సభ్యులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు గ్రామంలో నిర్మాణం చేసే శ్రీ వెంకటేశ్వర ఆలయ నిర్మాణంకు దాతలు ముందుకువచ్చి ఆర్థిక సహాయం అందజేసి గుడి నిర్మాణంకు సహకరించి స్వామివారి ఆశీస్సులు పొందాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ వెల్మమల్లారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏనుగు స్వామి రెడ్డి, నాయకులు గాండ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గోన్నారు.

# బాధితునికి చిన్ననాటి మిత్రుల చేయూత

## రూ.60 వేలు సాయం

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన నేరెళ్ల రాములు కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా ఇటీవలే చికిత్సలో భాగంగా ఎడమకాలు తొలగించారు. రాములు ఆర్థికంగా కొంత ఇబ్బంది పడుతుండగా 1988-89 ఎస్ఎస్‌సి గ్రూప్‌కు చెందిన తన చిన్ననాటి మిత్రులు కలిసి రూ.60 వేలు సేకరించారు. ఆదివారం రాములు ఇంటికి వెళ్లి మిత్రబృందం సభ్యులు ఇట్టి రూపాయలను రాములుకు అందించారు.

## బుగ్గరాజేశ్వరస్వామి జాతరలో పాల్గొన్న ఆది శ్రీనివాస్

రుద్రంగి, ప్రభాతవార్త :




వేములవాడ నియోజకవర్గం రుద్రంగి మండల కేంద్రంలోని బుగ్గరాజేశ్వరస్వామి జాతర మహోత్సవంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీబుగ్గరాజేశ్వరస్వామి ఆశీస్సులు అందరికీ ఉండి పాడి పంటలు సమృద్ధిగా పండి రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలని అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ స్వామివారి ఆశీస్సులు అందరికీ ఉండాలని వేడుకున్నారు. అందరికీ మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. వారివెంట ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీమల్లికార్జునస్వామి కళ్యాణం

### -ముగిసిన నెమళ్ల గుట్ట మల్లన్న జాతర

### - పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నేతలు

తంగళ్లపల్లి, ప్రభాతవార్త :



సిరిసిల్ల మున్సిపల్ పరిధి రగుడులో గల చారిత్రక నెమళ్ల గుట్టపై వెలసిన శ్రీ మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. చారిత్రక ఆలయంలో స్వామివారి కళ్యాణోత్సవాన్ని రగుడు శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కళ్యాణోత్సవంలో భాగంగా ఆదివారం నాగవెల్లి పట్నాలు వేసి, మధ్యాహ్నం వేళలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర టెక్స్‌టైల్, పవర్‌లూం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్, కౌన్సిలర్ పోచవేణి సత్య, బిఆర్ఎస్ సీనియర్ నేత పోచవేణి ఎల్లయ్య యాదవ్, యాదవ సంఘం అధ్యక్షుడు పోచవేణి కొమురయ్య యాదవ్, తంగళ్లపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, మండల నాయకులు బండ అంజయ్య యాదవ్, గోగు మల్లేశం యాదవ్, జక్కుల కొమురయ్య యాదవ్, లచ్చయ్య యాదవ్, సంఘం సభ్యులు, నేతలు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలోని తెలంగాణచౌక్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు, 20వ వార్డు కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు మాట్లాడుతూ దేశ దురాక్రమణ దారులైన మొఘల్ చక్రవర్తులకు భారతదేశం పౌరుషం చూపించి ఈనాటికి ఈ దేశం యొక్క వారసత్వ సంపద నేటి తరాలకు అందించిన స్ఫూర్తి ప్రదాత ఛత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంపీపీ బండ మల్లేశం, జిల్లా అధికార ప్రతినిధి గోపు బాలరాజు, చిలుక గట్టు, వివేక్‌రెడ్డి, గుడిసె మనోజ్, బిళ్ళ కృష్ణ, కోరెపు నరేష్, నామాల శేఖర్, సగ్గు రాహుల్, పోతారం సాయి, వెంకటేష్, సత్యం, సాయితో పాటు వివిధ క్షేత్రాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ మహారాజ్

### - పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత

పెద్దపల్లి, ప్రభాతవార్త.



భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ మహారాజ్ అని పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత ఒక ప్రకటనలో తెలిపారు. భారత దేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెల కొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించిన మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని పేర్కొన్నారు. హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడని కొనియాడారు. ఈ సంద ర్భంగా ఆయన జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత ఒక ప్రకటన ద్వారా ఘన నివాళి ప్రకటించారు.

## జాతీయ స్థాయి పోటీల్లో నాలుగు పతకాలు సాధించిన క్రీడాకారిణి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




హర్యానా రాష్ట్రంలోని కురుక్షేత్రలో ఈ నెల 16 నుంచి 19 వరకు జరిగిన నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొన్న యైటింక్లయిన్‌కాలనీకి చెందిన సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 ఉద్యోగి కాంటేవాడ బుగ్గాజీ సతీమణి రాధ నాలుగు పతకాలు సాధించారు. మొదటి రోజు 400 మీటర్ల రిలే రన్ గ్రూప్ పోటీలలో పాల్గొని బంగారు పతకం సాధించారు. 1600 మీటర్ల రిలే రన్ గ్రూప్‌లో రజత పతకం సాధించారు. చివరి రోజు వ్యక్తిగత పోటీలలో 45 ప్లస్ మహిళా విభాగంలో 200 మీటర్ల రన్‌లో రజతం, 400 మీటర్ల రన్‌లో రజత పతకాలు సాధించారు. ఈ సందర్భంగా మెడల్స్, పతకాలను నేషనల్ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సురేష్ కుమార్ శర్మ, రాంగోపాల్‌ల చేతుల మీదుగా ఆమె అందుకున్నారు. మెళకువలను నేర్పి, ప్రోత్సహించిన జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గజవెల్లి పురుషోత్తం, కల్లెం మహేందర్ రెడ్డి, తన భర్త కాంటేవాడ బుగ్గాజీకి ఈ సందర్భంగా రాధ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వాహకులతోపాటు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కల్లెం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆలయ నూతన కమిటీ ఎన్నిక

వెల్గటూర్,ప్రభాతవార్త :



వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీరామ భక్తాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ఆదివారం సర్పంచ్ మెరుగు మురళిగౌడ్,జెడ్పిటిసి బి.సుధారాణిరామస్వామి,ఎంపిటిసి పెద్దూరి హరికభరత్‌లో ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులుగా మెరుగు నరేష్‌గౌడ్,కోశాధికారిగా జూపాక కిరణ్,ప్రధాన కార్యదర్శిగా నతీష్,గౌరవ అధ్యక్షులుగా పెద్దూరి భరత్,కార్యవర్గ సభ్యులుగా నక్క సురేష్,గుండా జగదీశ్వర్,గోలి సత్తయ్య,షాగాని శ్రీనివాస్,బండెల రమేష్,గుమ్ముల వెంకటేష్,రాజేందర్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పాలకవర్గం అధ్యక్షులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో గురుతర బాధ్యతలు అప్పగించిన కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆలయ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని అన్నారు.

## మృతుడు కుటుంబానికి బియ్యం వితరణ

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన తూడి కనకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ పంపించిన 50 కిలోల బియ్యాన్ని కేసీఆర్ సేవాదల మండల అధ్యక్షుడు బింగి రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాయలవేణి శ్రీనివాస్,పిట్టల నరేష్,నక్క కార్తీక్,గుర్రాల సాగర్ ,శ్రీనివాస్,వార్డు సభ్యుడు దాసరి కుమార్‌స్వామి,ముదిరాజ్ సంఘం ప్రెసిడెంట్ యాదగిరి,రవి శంకర్,సంపత్,సది,రంజితులు పాల్గొన్నారు.

## శైవ క్షేత్రాల్లో ముగిసిన మహాశివరాత్రి వేడుకలు

### - ఆలయాల్లో భక్తులకు అన్నదానం

తంగళ్లపల్లి, ప్రభాతవార్త :



తంగళ్లపల్లి మండలంలోని శైవ క్షేత్రాల్లో మహాశివరాత్రి వేడుకలు ముగిశాయి. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని శివాలయం ఆవరణలో ఆదివారం భక్తులకు అన్నదానం చేశారు. అన్నదాన కార్యక్రమాలను ఎంపీపీ పడిగెల మానస ప్రారంభించారు. బస్వాపూర్‌లోని చారిత్రక శ్రీ రామలింగేశ్వర ఆలయంలో వేడుకలు ముగిశాయి. తాడూరులోని శివాలయంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా యాదవ సంఘం



అధ్యక్షుడు మిరల భాస్కర్ యాదవ్, సిరిసిల్ల సింగిల్విండో వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, తెలంగాణ జాగృతి మండల అధ్యక్షుడు కందుకూరి రామాగౌడ్, పడిగెల రాజు, సర్పంచ్ సురభి సరిత, గొడిశెల నీరజ, ఎంపీటీసీ పూర్మాణి కనకలక్ష్మి, కోడం రమేష్, సుద్దాల అరుణ శ్రీనివాస్, ఆసాని లావణ్య, దిడ్డి భాస్కర్, పడిగెల అనిల్, నేరెళ్ల అనిల్‌గౌడ్, ఆసాని చంద్రారెడ్డి, గర్రెపల్లి రమేష్, సత్తు శ్రీనివాసరెడ్డి, సత్తు రాంరెడ్డి, కర్నే బాలయ్య, సురభి నవీన్‌రావు, శ్రీరామోజు వేణుగోపాలచారి, తాటిపాముల శ్రీనివాస్‌గౌడ్, మోతె మహేశ్, పూర్మాణి లక్ష్మారెడ్డి, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## చర్చి నిర్మాణ సమస్యను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే

చింతలపాలెం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మండలపరిధిలోని చింత్రియాల పునరావాసం కింద నిర్మించిన చింత్రియాల గ్రామంలో చర్చి నిర్మాణ పనులు ఆగి పోయాయని ఆ కాలనీవాసులు ఎమ్మెల్యే సైదిరెడ్డికి విన్నవించుకోవడంతో వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి చర్చి నిర్మాణానికి సంబంధించిన పర్మిషన్లు, కావలసిన నిధులను వెంటనే క్లియర్ చేసి ఆ కాలనీవాసులు చర్చి నిర్మించుకునేందుకు అధికారులు సహకరించాలని ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ సందర్భంగా చర్చి కమిటీ సభ్యులు, మహిళలు ఎమ్మెల్యేను శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌరీ శంకరుల కళ్యాణం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని రామకృష్ణకాలనీలో ఆదివారం పూజారి ఊరుమడ్ల కిరణ్ శర్మ నేతృత్వం లో గుజ్జుల అనంత రెడ్డి - నర్సవ్వ, ఎదులాపూర్ సత్యనారాయణ - పుష్పలత దంపతుల సారథ్యంలో గౌరీశంకరుల కళ్యాణం నిర్వహించడం జరిగింది. గంగాభవాని ఆలయ కమిటీ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో శివ భక్తులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన వారు పాల్గొని మొక్కులు చెల్లించారు. ఆలయ కమిటీ చైర్మన్ గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మీసాల అంజయ్య, మాజీ సర్పంచ్ గుజ్జుల రవీందర్ రెడ్డి, న్యాయవాది సుగురి జగదీశ్వరాచారి, వార్డు సభ్యులు గుజ్జుల తిరుపతి రెడ్డి, ఆలువాల సంపత్, పొన్నం రమేష్, రావులకారి శ్రీధర్, కోతి రాజు, ఆవుల లచ్చయ్య, భూతం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేపీఎల్ టోర్నమెంట్ ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తలపెట్టిన కోరుట్ల ప్రీమియర్ లీగ్ కార్యక్రమాన్ని టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి యేడు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టోర్నమెంట్లు నిర్వహించడం అభినంద నీయమన్నారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటూ



క్రమ శిక్షణ అలవడు తుందన్నారు. అనంతరం కోరుట్ల ప్రెస్ క్లబ్ టీం సభ్యులు ప్రారంభ క్రికెట్ మ్యాచ్ ఆడగా, గెలుపొందిన ప్రెస్‌క్లబ్ టీంకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం నిర్వాహకులకు జెర్సీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, కౌన్సిలర్ రుద్ర శ్రీనివాస్, నిర్వాహకులు బాలరాజు, మొయిజ్‌లతో పలువురు నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఈటలను శ్రీనివాస్ విమర్శించే స్థాయి కాదు

### -- బిజెపి నేతలు

వీణవంక, ప్రభాత వార్త:



హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను లస్మక్కపల్లి గ్రామ ఉప సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ విమర్శించేస్థాయి కాదని మండల బిజెపి నేతలు మారం తిరుపతి రెడ్డి, బొంతల అమరేందర్, మద్దుల ప్రశాంత్ పటేల్, నారాయణ దాస్, గోపినాథ్‌లు అన్నారు. ఆదివారం వీణవంక మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... ఎమ్మెల్యే ఈటలతో వరి సీడ్ కేసులో ఇరుక్కు పోతే కాపాడింది ఈటల అనేది మర్చిపోయిన సంగతి గుర్తు చేశారు. ప్రశాంత్ మాట్లాడుతూ.... దమ్ముంటే నీ పదవి రాజీనామా చేసి నాతో పోటీ చేయాలని డిమాండ్ చేశారు. అమరేందర్ మాట్లాడుతూ..... ఈటల పై చేసిన ఆరోపణలకు బహిరంగ చర్చ వేదిక సమయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఈటలపై చౌకబారు మాటలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో పూదరి అనిల్, దామోదర్, రఘువరన్‌తో పాటు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలి

### టిబిసి జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :

మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో కొత్తగా ప్రవేశపెట్టి ఆమోదించాలని టిబిసి జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ కేంద్ర ప్రభుత్వంను కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నేతాజీ వృత్తి విద్యా కాలేజ్ సమావేశ మందిరంలో తెలంగాణ బిసి మహిళా సంక్షేమ జేఏసి జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లు-మహిళలకు సాధికారిత అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ బిల్లును తొలిసారిగా 1996లో పార్లమెంట్‌లో ప్రవేశ



పెట్టారన్నారు. 2010లో రాజ్యసభ ఈ బిల్లును ఆమోదించిందని కానీ లోకసభ ఆమోదముద్ర పడలేదన్నారు. 15వ లోక్ సభతో పాటు ఈ బిల్లు కూడా రద్దయిందన్నారు. కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఇచ్చిన డేటా ప్రకారం లోక్ సభ, రాజ్యసభలో మహిళలకు ఉండాలని డిమాండ్ చేశారు. టిబిసి మహిళా జేఏసి జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి మాట్లాడుతూ మహిళా సాధికారత గురించి పదే పదే ప్రకటనలు చేస్తున్న కేంద్రంలోని సర్కారు ఈ సారైనా ఈ బిల్లుకు మోక్షం కలి గించాలని కోరారు. అన్ని ప్రతిపక్ష పార్టీలు రాజకీయాల కతీతంగా మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమా వేశంలో ప్రధాన కార్యదర్శి పుప్పాల విజయ, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షురాలు మధురిమ, బిసి జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి విజయ్, ఉపాధ్యాక్షుడు సింగం భాస్కర్, జగిత్యాల జిల్లా యువజన అధ్యక్షుడు కూసరి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి పంబాల రామ్ కుమార్, టిబిసి మహిళా జెఏసి జిల్లా, డివిజన్, నియోజకవర్గ, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నల్లగొండ నూతన కమిటీ ఎన్నిక

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పారునంది జలపతి ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ఎస్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా సంఘాన్ని బలోపేతం చేయుటకు ప్రతి గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన కన్న కలలు నిజం చేయుటకు ప్రతి ఒక్కరం కంకణబద్ధులై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులుగా కవ్వంపల్లి సంపత్, ప్రధాన కార్యదర్శిగా కవ్వంపల్లి మహేష్, గౌరవ అధ్యక్షులుగా కవ్వంపల్లి తిరుపతి, సలహాదారులుగా కవ్వంపల్లి రాజయ్య, ఉపాధ్యక్షులుగా శనిగరం శ్రీనివాస్, ఎడెల్లి సంపత్, కార్యదర్శిగా కవ్వంపల్లి నరేష్, ప్రధాన కార్యదర్శిగా అందె నరేష్, కార్యవర్గ సభ్యులుగా మారేపల్లి శివ, కొంపల్లి నరేష్, రవి, శ్రీసాయి, చందు, అంజి తదితరులు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు వంతడపుల సంపత్, నల్లగొండ ఎంపిటిసి కవ్వంపల్లి పద్మ, ఉప సర్పంచ్ కవ్వంపల్లి తిరుపతి, మండల మహిళా అధ్యక్షురాలు కుంబాల లత, మండల ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, గౌరవ అధ్యక్ష సలహాదారులు బొర్ర రవీందర్, దుర్గం రాజమల్లయ్య, మండల ఉపాధ్యక్షులు తూర్పాటి అజయ్, తాళ్ళపల్లి నంద కిషోర్, ప్రధాన కార్యదర్శి అల్వాల సంపత్, కార్యవర్గ సభ్యులు ఎలుకపల్లి లక్ష్మణ్, అసంపల్లి అశోక్ తదితరులతో పాటు గ్రామానికి చెందిన పలువురు అంబేద్కర్ సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బల్మూరి వెంకట్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలో ఇటీవల వివిధ కారణాలతో నర్సింగాపూర్‌కు చెందిన శీలం మల్లారెడ్డి, లస్మక్కపల్లిలో దాసారపు మాణిక్యం, వీణవంకలో దాసరపు పోచయ్య, భోగం రామయ్య, బ్రాహ్మణపల్లిలో మండల నాగరాజ్‌తో పాటు పలు గ్రామాల్లో తమ నాయకుల ద్వారా మృతి చెందిన సమాచారం అందుకున్న హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ బల్మూరి వెంకట్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నేతలు హుస్సేన్, చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, రాజిరెడ్డి, మధుకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నేతలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, జిల్లా నేత నరేష్, జిల్లా యువ మోర్చా కార్యదర్శి చెపురి రాజు, సర్పంచ్ విజయ శ్రీనివాస్, స్థానిక యూత్ అధ్యక్షులు కృష్ణ, మండల యువ మోర్చా అధ్యక్షులు గోపినాథ్, సర్పంచ్ సంధ్య బాపురావు, అనిల్, తిరుపతి రెడ్డి, రఘువరన్, వెంకన్న, ప్రశాంత్ పటేల్, శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ ప్రధాన నీటి శుద్ధి కేంద్రం మరమ్మత్తులు

### -- రెండు రోజులు నీటి సరఫరా నిలిపివేత

### -- మిషన్ భగీరథ ఏఈఓ రామ్ కుమార్

జమ్మికుంట, ప్రభాత వార్త:

మిషన్ భగీరథ ప్రధాన నీటి శుద్ధి కేంద్రం మరమ్మత్తుల కారణంగా రెండు రోజులు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు హుజురాబాద్ మిషన్ భగీరథ ఏఈఓ రామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఫిబ్రవరి 21,22 మంగళవారం, బుధవారం రెండు రోజుల పాటు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. మిషన్ భగీరథ 125 ఎమ్ఎల్డి సిద్ధికేంద్రం మరమ్మత్తు చేస్తున్న సందర్భంగా హుజురాబాద్, హుస్నాబాద్, మానకొండూరు నియోజకవర్గాల్లో నీటి సరఫరా బంద్ ఉంటుందని ఆయన తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గంలో హుజురాబాద్, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట, జమ్మికుంట మండలాల్లో నీటి సరఫరా మంగళ, బుధవారాల్లో ఉండదని ప్రజలు ఇది గమనించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విజ్ఞప్తి చేశారు.

## ముత్యంపేటలో నిప్పంటుకొని గడ్డివాములు దగ్ధం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన బద్ధం మల్లిఖార్జున్ రెడ్డి అనే రైతుకు చెందిన పొలంలో పశువులకు మేతకు నిల్వచేసిన గడ్డివాము ఆదివారం ప్రమాదవశాత్తు నిప్పంటు కుని దగ్ధమ య్యాయి. సమాచారం తెలుసుకున్న రైతులు జగిత్యాల అగ్నిమాపక దళ సిబ్బందికి సమాచారం అందించగానే ఫైర్ ఇంజన్ సకాలంలో చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. కాగా ఈ సంఘటనలో సుమారు 650 గడ్డి కట్టలు కాలిపోగా వీటి విలువ సుమారు 60వేల వరకు ఉంటుందని అంచనా. రైతు మల్లిఖార్జున్ రెడ్డిని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

## ఆకర్షించిన వీరభద్ర ఖడ్గ విన్యాసం

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తూంగూర్ గ్రామంలో శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా రెండవ రోజు స్వామి వారి పల్లకి సేవ పురస్కరించుకొని గ్రామంలోని మొదటి ద్వారం అయిన కమాన్ చౌరస్తా (బస్టాండ్) వద్ద అర్చకులు శివపార్వతులకు దిష్టి తీసి శివతాండవ విన్యాసం,వీరభద్ర ఖడ్గ విన్యాసం చేశారు.ఇందులోని వీరభద్ర ఖడ్గ విన్యాసాన్ని చూడడానికి భక్తులు వందలాదిగా తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతిజితేంధర్,ఉప సర్పంచ్ రమేష్,ఎంపిటిసి ఆడెపు మల్లేశ్వరితిరుపతి,ఆలయ చైర్మన్ కొల్లూరి ప్రభాకర్,ఆలయ కమిటీ మెంబర్స్,ఆలయ అర్చకులు రాజన్న,ప్రవీణ్,గూడెం సత్తన్న,విగ్నేష్,భక్తులు పాల్గొన్నారు.

## హిందూవాహిని ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో ఆదివారం హిందూ వాహిని ఆధ్వర్యంలో శివాజి శోభయాత్ర స్థానిక ఎంపిడివో కార్యాలయం నుండి 9 గ్రామాలను కలుపుతూ శోభ యాత్ర నిర్వహించారు. శ్రీరాముల పల్లిలో బైక్ ర్యాలీ ముగింపు చేసి అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో మండల బాధ్యులు కోల అనిల్ మాట్లాడుతూ మహనీయులు శివాజీ మహరాజ్ బాటలో నడిచి హిందూ ధర్మ పరిరక్షణ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సురేంధర్, అమరేంధర్, పవన్,కార్తీక్, అనిల్,గణేష్,మహేంధర్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి వారి ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్ గోలి శ్రీనివాస్.అనంతరం ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించిన అర్చకులు,ఆలయ కమిటీ సభ్యులు.

## ఉగాది పురస్కారం అవార్డుకు ఎంపికైన రామకిష్టయ్య

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు సంగనభట్ల చిన్న రామకిష్టయ్య గత 23 ఏళ్లుగా సాహిత్యంలో ఎన్నో రచనలు రాయగా చెన్నైలోని తెలుగు వెలుగు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అందజేస్తున్న తెలుగు-వెలుగు బిరుదుకు రామకిష్టయ్యను ఎంపిక చేశారు. రామకిష్టయ్య పలు పత్రికలలోని మ్యాగ్జిన్‌లో పలు రచనలు చేశారు. కాగా రామకిష్టయ్య ప్రతిభను గుర్తించిన సదరు సంక్షేమ సంఘం ఉగాది పురస్కారానికి ఎంపిక చేయగా మార్చి 12న చెన్నైలో ఉగాది పురస్కారాన్ని అందజేయనున్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలోనే గ్రామాల అభివృద్ధి

### అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి
### పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం వడ్డెర కాలనీ గ్రామంలో రూ.15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ పనులను పరిశీలించి,ఎ.వెంకటికి సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.24 వేలు విలువగల చెక్కును అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అంతర్గాం గ్రామానికి చెందిన చింతలపల్లి సుప్రియకు ఇటీవల కొండగట్టు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ నక్కల రాధరవీంధర్‌రెడ్డి,పాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు రాజమణి గంగాధర్, బోనగిరి నారాయణ, ఉప సర్పంచ్‌లు నాగమ్మ లక్ష్మణ్, ఎంపిటిసి భూపెల్లి శ్రీనివాస్, నోముల శేఖర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రాజు, స్వామిరెడ్డి, యూత్ అధ్యక్షులు స్వామి రెడ్డి, నాయకులు, ఎల్లాల రాజీరెడ్డి, సురేష్, మల్లేషం, ఆదిరెడ్డి, లోక శేఖర్‌రెడ్డి ,శ్రీనివాస్,సిఐ ఆరిఫ్, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## హిందువుగా పుట్టినందుకు గర్విస్తున్నా...

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



హిందువుగా పుట్టినందుకు గర్విస్తున్నానన్నారు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.జగిత్యాల పట్టణంలో గీతవిద్యాలయం దగ్గర ఆదివారం శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ కుల మత బేధాలు లేకుండా అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు.కుల మతాల రాజకీయం చేయడం ద్వారా ఏ దేశం కూడా అభివృద్ధి చెందదని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించాలని కోరారు.శాంతి భద్రతలు ఎక్కడైతే ఉంటాయో ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రజలు సహకరించాలని అన్నారు.ఏ దేశం అయితే మతాల పేరిట విద్వేషాలు,రెచ్చగొట్టే విధంగా ఉన్నాయో అభివృద్ధికి దూరంగా పురోగతి లేకుండా ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇంచార్జీ ముదిగంటి రవీంధర్‌రెడ్డి,మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్ గోలి శ్రీనివాస్,మండలోజు రాజేంధర్,పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్,మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయి,జిల్లా రైతు బంధు సమితి సభ్యులు దామోధర్‌రావు,కౌన్సిలర్‌లు జుంబర్తి రాజ్ కుమార్,పంబాల రామ్‌కుమార్,నాయకులు,కార్యకర్తలు,హిందూ బందువులు,తదితరులు పాల్గొన్నారు.

## తిర్మలాపూర్ గ్రామ పంచాయతీ నిర్మాణానికి విరాళం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిర్మలాపూర్ గ్రామ పంచాయతీ నిర్మాణానికి సరిపోను భూమి లేనందున గ్రామ పంచాయతీ పక్కన గల దాదాపు 4 గుంటల భూమిని రూ.8 లక్షలకు కొనుగోలు చేశారు.దీనికి విరాళంగా పోలు శ్రీనివాస్ రూ.10 వేలు,జేరిపోతుల కొమురయ్య రూ.10 వేలు అందించారు.వీరికి గ్రామ పంచాయతీ పాలకవర్గం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కావున దాతలు సహకరించి గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహాయపడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మమల్లేష్‌యాదవ్,ఎంపిటిసి మహేష్,ఉప సర్పంచ్ లక్ష్మిమల్లయ్య,వార్డు సభ్యులు సత్యనారాయణరావు,వెంకటేశ్,రమమల్లేషం,కోఆప్షన్ అంజయ్య,సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ సురేష్‌రావు,ఎఎంసి డైరెక్టర్ లక్ష్మణ్,వైస్ చైర్మన్ గంగాధర్,మాజీ సర్పంచ్ హరేంధర్ ధర్మపురి రాజేంధర్,సాయిలు మహేంధర్,జనార్ధన రావు,రాజు,లక్ష్మన్,పంచాయతీ కార్యదర్శి కొమురయ్య,గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్దమనుషులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పశుగ్రాస విత్తనాలు పంపిణీ సిద్ధం

జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా రూరల్ మండలం లక్ష్మిపూర్ గ్రామ పశువైద్య ఉప కేంద్రంలో పశువైద్య ఉన్నత అధికారుల ఆధ్వర్యంలో పశుగ్రాస విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ తెలిపారు. పాడి పశువుల పెంపకంలో పశుగ్రాసానికై ప్రోటీన్స్ కల పచ్చి మేత తప్పనిసరని రైతులు గమనించాలి.కావున క్యాష్ 24 హైబ్రీడ్ జొన్న రకం సబ్సిడిపై ఐదు కిలోల బ్యాగుకు రూ.438 రూపాయలుండగా రూ.328 సబ్సిడీ పొంగ రూ.110 రూపాయలకు ఐదు కిలోల బ్యాగు పొందవచ్చని మొక్కజొన్న రకం 5 కిలోల బ్యాగుకు రూ.300 ఉండగా రూ.225 సబ్సిడీ పొంగ రూ.75కు పొందవచ్చని పేర్కొన్నారు.కావున లక్ష్మిపూర్ సబ్ సెంటర్ పరిధిలోని ధర్మారం జాబితాపూర్ రఘురాములకోట ఆసక్తి గల రైతులు సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు పొందవచ్చని తెలిపారు.

## ఎమ్మెల్యే సాయన్న మృతి పట్ల తీవ్ర సంతాపం

### వ్యక్తం చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతి పట్ల జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు.ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన కంటోన్మెంట్ నియోజకవర్గానికి, సికింద్రాబాద్ ప్రాంతానికి గొప్పగా సేవలందించారని అన్నారు. సాయన్న మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు.ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

వెల్గటూర్,ప్రభాతవార్త :



ఓటమి ఎరుగని వీరుడు శత్రువుల గుండెల్లో ధీరుడు హిందూ బంధువులందరికి ఆత్మీయ బంధువైన చత్రపతి శివాజీ జయంతి వేడుకలను వెల్గటూర్ మండలంలో ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వ హించారు. అఖిలపక్ష పార్టీల నాయకులంతా కలిసి శివాజీ చిత్రపటాన్ని ఆవిష్కరించి పూల మాలతో అలంకరించి నివాళులర్పించారు. యువకులంతా డిజె సౌండ్స్ మధ్యన కాషాయ జెండాలను రెపరెపలాడిస్తూ గ్రామాల గుండా బైక్ ర్యాలీ తీశారు.శివాజీ మహారాజ్‌కు జై అంటూ రాష్ట్ర రహదారిపై నినాదాలు చేస్తూ హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో పత్తిపాక వెంకటేష్,చల్లూరి రామచంద్రం,బొడ్డు రామస్వామి,మెరుగు మురళి,గోపతి నరేష్,రేగోండ రామన్న,శివాజీ భారీ సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

# కమనీయంగా శివపార్వతుల కల్యాణం...

## హాజరైన ఎంపి కోమటిరెడ్డి,ఎమ్మెల్యే చిరుమర్తి,మాజీ ఎమ్మెల్యే వీరేశం

*కట్టంగూర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

మండలకేంద్రంలో వేంచేసియున్న శ్రీఉమానాగలింగేశ్వరస్వామి ఆలయం ప్రజల, శివభక్తుల, శివనామ స్మరణంతో ఆలయం మారుమ్రోగింది. శనివారం మహాశివరాత్రిని పురస్కరించుకొని శ్రీ ఉమానాగలింగేశ్వరస్వామి ఆలయలో మహాశివరాత్రిని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈకళ్యాణమహోత్స వంలో భాగంగా గత రెండు రోజుల నుంచి సన్నాయి. మేళం చప్పుల్లతో ప్రజలు, భక్తులు,





కోలాట బృందాలతో, భక్త భజన మండలి,ఆలయ కమిటీ సబ్యులతో విగ్రహాలను మోస్తూ స్వామివారి జోడు సేవ. ఎదుర్కోలు కార్యక్రమాన్ని భక్తులు, నిర్వహుకులు ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం ఐదు గంటల నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు మధ్యాహ్నం వరకు గర్భగుడిలో స్వామివారికి అభిషేకం. పూజల్లో పాల్గొని విఘ్నేశ్వరుడు. నాగదేవతల దర్శనంతోపాటు శివలింగానికి పంచామృతాలతో అభిషేకించి, విభూది పూసి, పూలు, వండ్లు సమర్పించుకుని మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అవరణలోని నవగ్రహాల విగ్రహాలను దర్శించుకున్నారు.రాత్రి కళ్యాణ మండపంలో పురోహితులు వేదమంత్రాల మధ్య శివపార్వతుల కళ్యాణమహోత్స వాన్ని వైభవంగా నిర్వహించారు. ఈకల్యాణోత్స వానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం,టిపిసిసి నాయకులు దైద రవీందర్‌లు వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండలంలోని వివిధ ఆలయాల్లో జరిగిన పూజల్లో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య,జడ్పీటిసి తరాల బలరామ్,నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి,స్థానిక సర్పంచి చెనగోని సతీష్‌గౌడ్,ఆలయ కమిటీ చైర్మన్ యర్కల శ్రీనివాస్‌గౌడ్, చెరుకు నాగరాజు, యర్కల మురళి, జంజిరాల భాను, యర్కల గణేష్, ఆలయపూజారులు కొటూరు సత్యనారాయణశర్మ,రామడుగు శ్రీనివాస్‌శర్మ,పెండ్యాల శివప్రసాద్‌శర్మ,నర్సింగోజు బిక్షమాచారి,వామనశర్మ,నర్సింహశర్మ, విక్రమాచార్యులు, ఆలయ ధర్మకర్తలు రేణికుంట్ల ఉపేందర్‌శ్రీదేవి దంపతులు,రేణికుంట్ల ఉమామహేశ్వర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికులు వంగూరి లక్ష్మయ్య, గుడిపాటి శివప్రసాద్, గాదగోని వెంకన్నగౌడ్,కోమటి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల పక్షపాతి సీఎం కెసిఆర్

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

ముస్లింల పక్షపాతి ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని సాలార్జంగ్‌పేట రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టిన ఈద్గా ఆధునికీకరణ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల జీవన ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కృషి చేస్తుందన్నారు. విద్యాపరంగా ఉపాధి పరంగా వెనుకబడిన ముస్లింలకు మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలలు స్థాపించి నాణ్యమైన ఉచిత వసతితో కూడిన విద్యను అందిస్తుందన్నారు. పేద ముస్లిం యువతకుల వివాహానికి షాదీముబారక్ కింద రూ. 1,16,000 కట్నకానులకు ముఖ్యమంత్రి కెసిఆర్ మేనమామగా అందిసు_్తన్నారన్నారు. యువతకు ఉపాధి కల్పించేందుకు సబ్సిడీ రుణాలు అందించి ఆర్ధికంగా స్థిరపడేందుకు ప్రభుత్వం సహాయం అందిస్తుందన్నారు. పూర్వకాలం నుండి ఎంతో చరిత్ర కలిగి ఉన్న మసీదులు శిథిలావస్థకు చేరుకున్న దశలో బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షలాది రూపాయలు మంజూరు చేసి వాటిని భవిష్యత్ తరాలకు పదిలంగా ఉ ంచిందన్నారు. ఈద్గాలు ముస్లింలకు పవిత్ర స్థలాలుగా గుర్తించి వాటి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. మౌజన్‌లు, ఇమామ్‌లకు ప్రతి నెలా గౌరవ వేతనాలు ఇస్తూ వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తున్నామన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా కానుకలు, ఇఫ్తార్ విందులు ఇచ్చిఐ పేద ముస్లింలంతా పండుగ ఘనంగా జరుపుకునేలా తోడ్పాటునందిస్తుందన్నారు. మైనార్టీలంతా సీఎం కెసిఆర్ వెంట నడవాలన్నారు. తన ఎమ్మెల్యే కోటా నుండి రూ. 20 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యేను ముస్లింలు ఘనంగా సన్మానించారు. సాలార్జంగ్‌పేట ముఖద్వారం నుండి భారీ ఎత్తున ఎమ్మెల్యేకు బైక్ ర్యాలీతో స్వాగతం



పలికారు. కౌన్సిలర్ షేక్ మదార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అబ్దుల్ ఖాదర్, సదర్ మహ్మద్, ముఫ్తీ అహ్మద్, అల్తాఫ్ హుస్సేన్, మహ్మద్, నయీం, భాషమియా, ఆయుబ్ మౌలానా, షఫీ, ఖదీర్, ఫాతిమా, ఖాజా, కందుల చంద్రశేఖర్, షాబుద్దీన్, సాదిక్, రహీం, నైజాం, చందు నాగేశ్వరరావు, వెంపటి మధు, బెజవాడ శ్రవణ్, వంటిపులి శ్రీను, సంపెట ఉపేందర్, టిఆర్ఎస్ నాయకులు, ముస్లిం మత పెద్దలు

# అలరించిన శివరాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మాజీ ఎంపీపీ జన్నాయికోడే అమృతమ్మ శంకరయ్య స్మారకార్థం వారి కుమారులు గ్రామ సర్పంచ్ నగేష్, మాజీ ఎన్‌వైఎం అధ్యక్షులు యుగెందర్‌లు నేతాజీ శివాజీ యువజన మండలలు, పాల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి పాఠశాలల సాంస్కృతిక కార్యక్రమాలను ఎంపీపీ తండ మంగమ్మ, శ్రీశైలం గౌడ్, అమృతమ్మ శంకరయ్యల చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. మాజీ ఎంపీపీ జన్నాయికోడే అమృతమ్మ శంకరయ్యలు చేసిన సేవలను గుర్తు చేశారు. వారిని గుర్తు చేస్తూ న్విహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో దాగివున్న కళా ప్రతిభను వెలికితీయడం మంచి కార్యక్రమం అన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు కళాభిమానులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, ఎస్ఐ మధు, ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ పొన్నగాని జహంగీర్ గౌడ్, ఎసెంసీ చైర్మన్ కోరే బీరప్ప, రైతు బంధు జిల్లా డైరెక్టర్ కోరే బిక్షపతి, మండల రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, సీపీఎం జిల్లా నాయకులు రచ్చ గోవర్ధన్, బీజేపీ జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, నేతాజీ శివాజీ యూత్ అధ్యక్షులు ప్రతికంఠం శంతన్ రాజు, కోరే మల్లేశం, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కోరే వెంకన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, పట్టణ బీజేపీ అధ్యక్షులు లోడి వెంకటయ్య, సీపీఎం పట్టణ శాఖ అధ్యక్షులు రాచమల్ల సత్తయ్య, సీపీఐ పట్టణ శాఖ అధ్యక్షులు పంజాల వెంకన్న, వివిధ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



# తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమే

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

దేశంలో మాదిరిగానే రాష్ట్రంలోనూ రానున్న ఎన్నికల్లో బిజెపి జయకేతనం ఎగురవేస్తుందని, దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజా గోస – బిజెపి భరోసా యాత్రలో భాగంగా మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా ఛత్రపతి శివాజి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన కార్నర్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజాకర్షక హామీలు ఇచ్చిన కెసిఆర్ ఇప్పుడు రెండవ దఫా అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల పూర్తయినా హామీలను నెరవేర్చడం లేదని, ఆయన పాలన మొత్తం నిజాం, తుగ్లక్ పాలనను గుర్తు చేసేలా ఉందని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీ, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళిత బంధు, నిరుద్యోగ భృతి తదితర పథకాలతో రాష్ట్ర ప్రజలను మోసం చేసుకుంటూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 12 కోట ్ల మరుగుదొడ్లు నిర్మించిందని, 14 కోట ్ల గ్యాస్ పొయ్యిలను ఉచితంగా అందజేసిందని గుర్తు చేశారు. రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలతో పాటు వ్యవసాయ పనిముట్లపై రాయితీ కల్పిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో నిరంకుశ పాలనను అంతమొందించాలంటే ప్రజలు బిజెపి పార్టీని ఆశీర ్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మైళ్ల నర్సింహ, మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహగౌడ్, బూత్ కమిటీ అధ్యక్షులు నార్సింగ్ వెంకటేష్, రాచకొండ నరేష్, గరిషె లింగస్వామి, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పాపని వనజ వాసుదేవ్, బిజెవైఎం మండల అధ్యక్షుడు గరిషె నరేష్, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, వార్డు సభ్యులు గరిషె శ్రీనివాస్, మైళ్ల గీత పరమేష్, సింగిల్‌విండో డైరెక్టర్ బుస్సు అంజమ్మ



నర్సింహ, శక్తి కేంద్రం సహ ఇంచార్జి నీల నర్సింహ, నాయకులు గోపగోని శ్రీనివాస్, నల్లగంటి సైదులు, సోమగోని నర్సింహ, రాచకొండ మల్లేష్, గంజి నర్సింహ, అన్నెబోయిన స్వామి, రెడపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.